ప్రజాశక్తి

Vol. 2, no. 18

(May. 12, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 18

(May. 12, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0

PRAJASAKTI

Regd. No. M. 4486.

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీగాని
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 12-5-43 బెజవాడ | సంచిక 18

భారత కార్మికోద్యమ చరిత్రలో నూతన ఘట్టం

———///———

20వ అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు

మన దేశంలోని పారిశ్రామిక కేంద్రాలలో నాగపూరు ఒకటి. జి. ఐ. పి. రైల్వే కార్మికులు, బట్టలమిల్లు కార్మికులు, యిక్కడ కేంద్రీకరింపబడ్డారు. మే 1, 2 తారీఖులలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 20వ మహాసభ ఇక్కడ జరిగింది. ఒక మూల రాజకీయ ప్రతిష్టంభన, యింకొకమూల కార్మికుల జీవిత పరిస్థితులు దుర్భరమగుట, వేరొకవైపు ఫాసిజం ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యాన్ని నాశనం చేయ యత్నించుట. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో అఖిల భారత కార్మికసంఘ ప్రతినిధులు నాగపూరులో సమావేశమయ్యారు. బొంబాయి, బెంగాలు, మదరాసు, ఆంధ్ర, కేరళ, మధ్యరాష్ట్రం, సంయుక్తరాష్ట్రం, పంజాబు, సింధు, అస్సాం, బీహార్ రాష్ట్రాలనుంచి 146 కార్మికసంఘాల తరపున 305 గురు ప్రతినిధులు వచ్చారు. ఇండియాలోని అన్ని పరిశ్రమలలోని కార్మిక ప్రతినిధులు హాజరయ్యారు. "మేడే" నాడు సభ తాలేజీ నినాదాలతో మారుమోగింది.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అఫిలియేటు అయిన సంఘాలు మొత్తం 191. వాటిసభ్యుల సంఖ్య 3,69,803. వెనుకటి సంవత్సరం 182 యూనియన్లు మాత్రమే అఫిలియేటు అయినవి. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు చరిత్రలో యింతమంది ప్రతినిధులు హాజరవ్వడం ఎప్పుడూ జరగలేదు. కార్మిక వర్గాన్ని ఏకముచెయ్యాలి, ప్రతిష్టంభనను తొలగించాలి, కార్మికుల హక్కులను నిలబెట్టాలి — ఇవి ప్రతినిధుల నెదుర్కొన్న ప్రధాన కర్తవ్యాలు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఐక్యత

15 సంవత్సరముల క్రితం నాగపూర్‌లో అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జరిగింది. అప్పటికీ, యిప్పటికీ ఉద్యమం ఎంతో వృద్ధి చెందింది. అప్పుడు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో లేని ఐక్యత ఇప్పుడు సాధ్యమైంది. కమ్యూనిస్టులు అన్నిరాష్ట్రములలోనూ బలమైన యూనియనులు నిర్మించగల్గారు. ఇది అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అఫిలియేటు అయినవి. అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో కమ్యూనిస్టులు ఒక బలమైన గ్రూపు. క్రమశిక్షణ, సరియైన రాజకీయ దృక్పథము, గల్గిన గ్రూపు ఇదే. డెలిగేట్లలో వీరిసంఖ్య 167. వీరు 80 యూనియన్లకు ప్రతినిధులు. మిగతావి యన్. యమ్. జోషి, జమ్నాదాస్ మెహతా, బి. కె. ముఖర్జీ, లేబరుపార్టీ మొదలైనవారివి. ఐక్యత లేనివి. వీరు ట్రేడ్ యూనియనిస్టులుమాత్రమే కమ్యూనిస్టులతో సిసలైన ట్రేడ్ యూనియనిస్టు లందరూ ఏకీభవించారు. కమ్యూనిస్టులకు బలమైన మెజారిటీ ఉన్నప్పటికీ, ట్రేడ్ యూనియన్ ఐక్యతను సాధించగల్గారు. మిగతా పైగ్రూపుల ప్రాతినిధ్యాన్ని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో ఉంచగల్గారు. "కమ్యూనిస్టులు లేనిదే ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఒక పార్సు అయ్యేది" అన్నవాక్యం మహాసభలో మారుమ్రోగింది.

ఆంధ్రరాష్ట్ర ప్రాతినిధ్యం

ఆంధ్రరాష్ట్రంలో 7 యూనియనులు అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఎఫిలియేట్ అయినవి. ఆంధ్రరాష్ట్ర మునిసిపలు & లోకలుబోర్డు పనివారల సంఘం, ఆంధ్రరాష్ట్ర ప్రెస్ పనివారల సంఘం, గూడూరు డివిజను మైకావర్కర్ల యూనియను, చీరాల ఐ. యల్. టి. డి. పుగాకు వర్కర్ల సంఘం, బెజవాడ పి. డబ్ల్యు. డి. వర్కర్ల యూనియన్, విశాఖపట్నం పోర్టుహార్బరు వర్కర్ల యూనియన్.

కామ్రేడ్
సి. వి. కె. రావు

తీర్మానాలు

సమావేశంలో, బాబు బెనర్జీ అధ్యక్షోపన్యాసం అయాక దరిదాపు 25 తీర్మానాలు ఆమోదించబడినవి. ముఖ్యమైన తీర్మానాలను కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. కామ్రేడ్ బంకింముఖర్జీ మేడే తీర్మానమును ప్రతిపాదించాడు. కయ్యూరు కామ్రేడ్సుకు సంతాపమును ప్రకటించుతూ ఒక తీర్మానం తరువాత కార్మికుల హక్కుల గురించి తీర్మానాలు ఆమోదించబడ్డాయి. నావికుల హక్కులగురించి, జబ్బుల ఇన్సూరెన్సు, జూటు, రైల్వే, బట్టలు, గనులు, టీఎస్టేట్లు, పెట్రోలియం, బీడీ పనివారలు, ప్రాథమికోపాధ్యాయుల హక్కుల గురించి తీర్మానాలు చేయబడ్డాయి.

కార్మికసంస్థలమీద, వర్కర్లమీద, ప్రభుత్వం యొక్క నిర్బంధవిధానాన్ని నిరసించడమైంది. డిఫెన్సు రూల్సుపట్ల ప్రభుత్వవిధానాన్ని నిరసిస్తూ, రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయవలసిందిగా తీర్మానించబడింది. దక్షిణాఫ్రికాలోని భారతీయుల హక్కులకు భంగం కలుగచేసే ఆక్టుకు నిరసించడమైంది. రెడ్ఆర్మీని అభినందిస్తూ తీర్మానించబడింది.

ప్రభుత్వానికి, రైల్వే బోర్డుకు అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రైల్వేపనివారలకు అధికధరల వేతనము రు 30/ చొప్పున యిస్తేనే కాని జీవితావసర ఖర్చుకు సరిపోదని హెచ్చరించింది. యిప్పుడు కొత్త స్కేలుప్రకారం రైల్వేబోర్డు యిస్తున్న హెచ్చింపు ఏమాత్రమూ వర్కర్లకు సరిపోక, అక్కడక్కడ సమ్మెలు ప్రారంభమైనట్టు అవి బయలు దేరుతున్నవి. ప్రభుత్వము రైల్వేవర్కర్ల జీవితాన్ని గురించి తగిన శ్రద్ధ తీసుకోకపోతే, పరిస్థితులు విషమించును. అందుచేత రైల్వేమెన్స్ ఫెడరేషను కోరిన కోర్కెలను ఆమోదించవలెనని ప్రభుత్వాన్ని, రైల్వేబోర్డును కోరడమైంది.

జీవితావసర ఖర్చులు మితిమీరుటవల్ల కార్మికులు తిండికి యిబ్బంది పడుతున్నారు. దానికి కారణము యజమానులు, ప్రభుత్వము సరియైన శ్రద్ధ తీసుకోకపోవడము. అధికధరల వేతనములు యిచ్చినచోట్ల అవి సరిపోవడములేదు. ముఖ్యమైనచోట్ల సమ్మెలు చేస్తేనేకాని ఆ అధికధరలవేతనములు సహితం రావడంలేదు. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రభుత్వాన్ని సరియైన అధికవేతనములు నిర్ణయించమనీ, లేనియెడల కార్మికులలో పరిస్థితులు విషమిస్తవనీ, హెచ్చరించింది.

ఆహార పదార్థాలు

ఆహారపదార్థాల కరువు మూలంగా క్లిష్టపరిస్థితి ఏర్పడింది. కాన అన్నిపార్టీలు, సంస్థలు ఏకమై, ఆహారపదార్థాలను సరఫరా చేయించి అరాచకాన్ని, ఆకలిబాధను, నివారించాలి. ఆహారపదార్థాల కరువునకు కారణము, ప్రభుత్వం ధరలకూ, సప్లయికీ సరియైన సమన్వయం ఏర్పర్చక పోవడమే కాకుండా, దేశములో ప్రజల విశ్వాసం పొందగల్గిన జాతీయ ప్రభుత్వమును ఏర్పరచకపోవడము. అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రజల ఆహారకమిటీలద్వారా సరకులను సప్లై చేయించుట, వ్యవసాయదారునికి సరియైన ధర నిర్ణయించుట ప్రజలకు అందుబాటులో నుండేటట్లు ఆహారపదార్థాల ధరలుంచేటట్టు చేయాలని కోరుచున్నది.

ప్రభుత్వం, ప్రజలతో సహకారం చేయకపోతే ఆహారపదార్థాల సమస్య పరిష్కారం కాదని ప్రభుత్వమును హెచ్చరించడమైంది. అన్నిపార్టీలు, సంస్థలు ఏకమై, ఆహారకమిటీలను స్థానికప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిందిగా అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కోరుచున్నది.

రేషనింగు

ఆహారపదార్థాల రేషనింగును గురించి ట్రేడ్ యూనియన్ సమావేశం ప్రభుత్వానికి యీ క్రింది సూచనలిచ్చింది :

1. ప్రజల కనీస అవసరాలేవో ముందుగా అంచనావేసి, ఆ అంచనా ప్రకారం ఒక్కొక్క వ్యక్తికి, లేక కుటుంబానికి, కావలసిన పదార్థాల మొత్తాన్ని నిర్ణయించాలి.

2. ప్రతివ్యక్తికి ఆహారపదార్థాలన్నీ అందుబాటులో ఉండే రీతిని వాటి ధరలు నిర్ణయించబడాలి.

3. రేషనింగ్ సక్రమంగా అమలుజరుపుతున్నదీ లేనిదీ తనిఖీచేయడానికి ప్రజాప్రతినిధులతో గూడిన ఆహారకమిటీలను ప్రభుత్వం గుర్తించాలి.

4. చిల్లరవ్యాపారస్తుల ద్వారా సరుకుల్ని అమ్మే వారి ప్రతి దుకాణదారుకు నిర్ణీతమైన కొనుగోలుదారుల సంఖ్యను నియమించాలి.

రాజకీయ తీర్మానము

దీనిమీద చర్చ జరిగింది. కమ్యూనిస్టుల తీర్మానానికి వ్యతిరేకంగా జాతవ్వ వేరొక తీర్మానం తెచ్చారు. కమ్యూనిస్టు తీర్మానము గాంధీజీ మొదలగు కాంగ్రెసు నాయకులను విడుదల చెయ్యాలనీ, జాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచెయ్యాలనీ, కాంగ్రెసు—ముస్లింలీగ్‌లమధ్యఐక్యత అవసరమనీ, మిత్రరాజ్యాలలోని కార్మికోద్యమాలు భారతీయుల హక్కుల నిలబెట్టుటకై వారివారి ప్రభుత్వాలమీద తగిన ఒత్తిడి తీసుకురావాలనీ హెచ్చరింపబడింది. జాతవ్వ తీర్మానం జాతీయప్రభుత్వస్థాపనకు హిందూముస్లిం ఐక్యతయొక్క అవసరాన్ని గుర్తించలేదు. ఒక పోరాటసిద్ధాంతాన్ని లేవదీసింది. వోటింగులో జాతవ్వ తీర్మానం ఓడిపోయింది.

కమ్యూనిస్టుతీర్మానం ఓటింగుకు వచ్చింది. ఏ రాజకీయ తీర్మానానికైనా 3/4 మెజారిటీ ఉండాలనే రూలు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో పూర్వమునుండి ఉంది. ఓటింగులో 424 వోట్లు అనుకూలంగానూ, 182 వ్యతిరేకంగానూ వచ్చినవి.* మెజారిటీ ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. కాని, పై పాతనిబంధన ప్రకారం 3/4 మెజారిటీలేదు. టెక్నికల్‌గా తీర్మానము త్రోసివేయబడింది. అయినప్పటికీ, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో కమ్యూనిస్టు తీర్మానానికి నూటికి 68 వోట్లు వచ్చాయంటే, ఏవిధంగా కమ్యూనిస్టుల రాజకీయ దృక్పథం బలపడుచున్నదో స్పష్టమవుతుంది. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు సరియైన రాజకీయ దృక్పథ మిచ్చుటలో యిది ప్రథమ విజయము.

ఎన్నికలు

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మొదటిసారి కమ్యూనిస్టు నాయకుడైన కామ్రేడ్ డాంగేను ఎన్నుకుంది. డాంగే కార్మికోద్యమంలో ఆరితేరిన నాయకుడు. మొత్తం 13 సంవత్సరములు జైలులో నిర్బంధింపబడ్డాడు. నూతన సంవత్సరముకు ఈ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడింది: అధ్యక్షులు : కామ్రేడ్ డాంగే. ఉపాధ్యక్షులు: యన్. వి. సెన్, ప్రమోసిక్, బి. కె. ముఖర్జీ, జి. యం. ఖాన్, ఖుర్వాన్, గారలు ప్రధానకార్యదర్శి: యన్. యమ్. జోషి సహాయకార్యదర్శులు: కాంతాబలిరావు, యన్. యన్. మిరాజ్‌కర్, పాడ్కె. కోశాధికారి : ఖేడ్గికర్.

రాబోయే మహాసభ కలకత్తాలో పెట్టుటకు నిర్ణయింపబడింది. ట్రేడ్ యూనియన్ రికార్డు (పత్రిక)కు సంపాదకవర్గంలో కామ్రేడ్సు డాంగే, మిరాజ్‌కర్‌లు తీసుకోబడ్డారు.

---

* నిబంధనావళి ప్రకారం, ఒక్కొక్క సంస్థకు ప్రాతినిధ్యం వహించే డెలిగేట్లందరి తరపున ఒకే డెలిగేట్ వోటు చేయవచ్చును.

ప్రజాశక్తి

బుధవారం 12-5-1943

రైల్వే కార్మికులపట్ల - అధికారుల మొండిప్రవర్తన

అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్‌తరఫున ఒక రాయబారవర్గం ఏప్రిల్ 26 వ తేదీని రైల్వేబోర్డును కలుసుకొని, ప్రతికార్మికునికి నెలకు కనీసం రు. 30 ల చొప్పున అధికధరల అలవెన్సు ఈయవలసిందనికోరగా, రైల్వేబోర్డు నిరాకరించింది.

ఫాసిస్టుల్ని సంహరించడానికి యుద్ధం ఇంకా కొనసాగుతూం డగానే, ఆహారపదార్థాల కరువువల్ల, దారుణమైన నిర్బంధవిధానం వల్ల, దేశంలో ఏర్పడిన మహాసంక్షోభం ప్రజల శారీరక-మానసిక శక్తుల్ని క్షీణింపజేస్తూండగానే, రైల్వేయజమానులు కార్మికులపట్ల అవలంబిస్తూన్న మొండిప్రవర్తన యావద్భారతదేశంలోని రైల్వే పరిశ్రమకు మహాప్రమాదాన్ని కల్గించుతోంది. ఆహారపదార్థాలను ఒకచోటునుండి మరోచోటికి రవానాచేసేది రైల్వే కార్మికులు. విమానదాడుల సమయంలో ప్రజల్ని వేగంగా, ప్రమాదం లేని చోట్లకు తీసుకువెళ్లేది రైల్వేకార్మికులు. సైనికులకు తమ వర్కు షాపుల్లో ఆయుధాలు తయారుచేసిపెట్టేది రైల్వేకార్మికులు. వాటిని రవానాచేసేది రైల్వేకార్మికులు. జాతీయ రక్షణలో రైల్వేకార్మికులపాత్ర ఎంతప్రధానమైనదో సర్. ఎడ్వర్డు బెంథాల్ (ఇండియా ప్రభుత్వంలో రైల్వేశాఖసభ్యుడు) సహితం గుర్తించాడు. "నెలకు సుమారు 400 స్పెషల్ రైళ్లు నడుస్తున్నాయి. గతసంవత్సరంలో 1½ కోట్లటన్నుల మిలిటరీ అవసరాలు రవానా చేయబడ్డాయి. అనగా యుద్ధానికిపూర్వంకంటె 30 రెట్లు అధికం అన్నమాట." అని బెంథాల్ వివరించాడు. అయినప్పటికీ, రైల్వే బోర్డు, ఇండియాప్రభుత్వం, రైల్వే కార్మికులయెడల అవలంబిస్తూన్న వైఖరి రైల్వేలను స్తంభింప చేస్తూంది.

1943—44 సంవత్సరానికి రైల్వేలమీద ఖర్చుకంటె ఆదాయం రు. 38 కోట్లు అధికంగా వచ్చినప్పటికీ, బడ్జెట్‌లో ఇండియా ప్రభుత్వం కార్మికులకు అధికధరల ఎలవెన్సుకై ఒక్క దమ్మిడీ కూడా ప్రత్యేకించలేదు. 1942 ఆగస్టులో రైల్వేకార్మికుల కియబడిన ఎలవెన్సురేట్లు సముద్రంలో కాకిరెట్టవంటివి. రైల్వే కార్మికులందరినీ 3 జోన్లుగా విభజించి, 3 రేట్లు యిచ్చారు. నెలకు రు. 10-8-0 కంటె ఎక్కువ ఏ సందర్భంలోనూ ఈయలేదు. వెంటనే రైల్వేకార్మికులు యజమానుల పంథాకు అసమ్మతి చూపుతూ ఎలవెన్సును ఎక్కువచేయాలనీ, జోన్లపద్ధతిని విర్మూలించాలనీ, బ్రహ్మాండమైన ఆందోళన లేవతీశారు. తీర్మానాలు, మహజర్లు, డెప్యుటేషన్లు, వర్షంకురిసినట్లు కురిశాయి.

కార్మికులఅసంతృప్తి యింకాతీవ్రరూపం దాల్చింది జి. ఐ. పి. రైల్వేలోను, బి. బి. అండ్ సి. ఐ. రైల్వేలోను, 20,000 మంది కార్మికులు సమ్మెచేశారు. జి. ఐ. పి., బి. బి. అండ్ సి. ఐ. రైల్వేపనివారలసంఘాలు సమ్మెచేయడానికి వోట్లిచ్చాయి.

కార్మికుల యీ ఒత్తిడికి రైల్వేబోర్డు లొంగి, ఫిబ్రవరి 1 వ తేదీనుండి (1943) ఎలవెన్సు రేట్లను హెచ్చిస్తూ ఒక ప్రకటన గావించింది. ఈసారి కార్మికులందరినీ నాలుగు జోన్లుగా విభజించి, రు. 16, రు. 14, రు. 11, రు. 8. చొప్పున ఎలవెన్సు యివ్వడానికి నిర్ణయించింది.

మార్చి 25, 26, 27 తేదీలలో 7 లక్షలమంది రైల్వే కార్మికుల తరఫున, అఖిలభారత రైల్వేపనివారలసంఘం సమావేశమై, యీ కొత్త రేట్లకు కార్మికులు సమ్మతించరనీ, నెలకు కనీసం రు. 30 ల చొప్పున కార్మికులందరికీ, ఒకే రేటుప్రకారం, ఎలవెన్సు ఈయాలనీ, ధరల పెంపుదలలో 100 కి ప్రతి 5 పాయింటుకు రు. 1-8-0 చొప్పున అదనంగా ఈయాలనీ, తీర్మానించింది. మిలిటరీ యూనిట్లలో చేరిన కార్మికులకుకూడా ఈ రేటు ప్రకారం ఎలవెన్సు ఈయాలనీ, ప్రతి 100 మంది ఉన్న రైల్వే స్టేషనువద్ద ఒక చౌకదిపోను ఏర్పాటుచేయాలనీ, కూడా తీర్మానించారు.

యుద్ధానికి పూర్వంకంటె ధరలు 100 కి 200 కు పైగా పెరిగి పోయిన ఈరోజుల్లో, కార్మికులు కోరుతూన్న రు. 30 ల చొప్పున అధిక ధరల ఎలవెన్సు కోరడం ఏమాత్రమూ ఎక్కువకాదు. అదిగాక, రైల్వే పనివారల సంఘం తొందరపడి కార్మికుల్ని సమ్మెకు ప్రోత్సహించలేదు. రైల్వేబోర్డు కార్మికుల కోర్కెను నిరాకరిస్తే, ఒక మధ్యవర్తిని (Adjudicator) నియమించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. దేశ రక్షణపట్ల కార్మికులుచూపే ఆసక్తిలో యజమానుల అదుర్దా ఎన్నోవంతో, పాఠకులు ఊహించుకొనవచ్చు.

పై కోర్కెలను బలపరుస్తూ దేశంఅంతటా రైల్వేకార్మికులలో తీవ్రమైన ఆందోళన ప్రారంభమయింది. జి. ఐ. పి., బి. బి. అండ్ సి. ఐ., రైల్వే లైన్లలో, 14 చోట్ల కార్మికులు తమకిచ్చే జీతాలను తీసుకోకుండా అసమ్మతిని ప్రకటించారు. ఇంకా అనేక చోట్ల ఆకస్మాత్తు సమ్మెలువచ్చే పరిస్థితులేర్పడ్డాయి రాయలసీమ లోని ప్రజలు తిండిలేక మాడుతూంటే, అక్కడి వేలకొద్దిరైల్వే కార్మికులు 'సి' 'డి' జోన్లలోనే చేర్చబడి, తక్కువ ఎలవెన్సుతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.

ఏప్రిల్ 26 వ తేదీని కార్మికుల రాయబార వర్గానికి రైల్వే బోర్డు యిచ్చిన జవాబునిని ఆ సంఘ సభ్యులు తీవ్రంగా అసంతృప్తి చెందారు. దేశరక్షణచట్టంయొక్క 81వనిబంధనప్రకారం, కేంద్ర ప్రభుత్వం ఒక మధ్యవర్తిని నియమించవలసిందని కోరుతూ పై సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వమైనా పనివారల కోర్కెను అంగీకరించకపోతే, దేశం అంతటా రైల్వే సమ్మెలు వ్యాపించడంలో ఆశ్చర్యంఉండదు.

కామ్రేడ్ జోషీ చెప్పినట్లు, భారతదేశం ఆగస్టు 9 వ తేదీ నాడుఏస్థితిలో వుందో, కార్మికవర్గం యీ రోజున ఆ స్థితిలోవుంది. రైల్వేబోర్డు మనదేశ రక్షణతో ఆటలాడుతోంది. వెంటనే ఇండియా ప్రభుత్వం కనీసం మధ్య వర్తినైనా నియమించక పోతే, దేశరక్షణను మట్టిపాలుచేసినదౌతుంది. దేశంలో సమ్మెలు వ్యాపిస్తే, వాటికి బాధ్యులు తామే అవుతారు. ఆ సమ్మెల ఆధారంతో జపాన్ ఏజంట్లు బలపడతారు.

ఈ ప్రమాదాన్ని తప్పించడానికి ప్రజాసామాన్యం రైల్వే కార్మికుల కోర్కెలను బలపరచుతూ, ప్రభుత్వం మీద తీవ్రమైన ఒత్తిడి తేవలసియుంది. కార్మికులు, వారి నాయకులు, ఇంత వరకు ఎంతో ఓపిక వహించారు. సమ్మెలు వ్యాపించకుండా జాగ్రత్త వహించారు. కాని, అగ్ని పర్వతం బ్రద్దలయేటట్లుంది. ఈ పరిస్థితిని మార్చగలశక్తి మన దేశ ప్రజలలోనే వుంది. అన్ని ప్రజాసంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు, వెంటనే ముందుకొచ్చి, దేశాన్ని మహాప్రమాదంనుండి కాపాడే నిమిత్తం, ఐక్యతతో, కార్మికుల కోర్కెలకై ఆందోళన చేయవలసిందని కోరుతున్నాం. ఆలస్యం అమృతం విషం.

రైల్వే కార్మికులకు మాహెచ్చరిక యేమంటే: మీలో ప్రతివారు సంఘంలో సభ్యులుగా చేరండి. తొందరపడి అకస్మాత్తు సమ్మెలకు దిగవద్దు. మీ సంస్థ నాయకత్వాన నిర్మాణయుక్తంగా, కట్టుబాటుతో, ఐక్యతను సాధించండి. ట్రాట్‌స్కీ వాదులు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకువారు, పన్నే పన్నాగాలలో పడవద్దు. మీ హక్కులకై మీరు గావించే పోరాటానికి ఎంత యెక్కువ మంది ప్రజా సామాన్యంయొక్క సహకార సానుభూతులను సంపాదించ గల్గుతారో, అంత త్వరగాను, సులభంగాను, మీరు విజయం సాధించగల్గుతారు.

పొగాకు పన్ను

ఇండియా ప్రభుత్వంచే యిటీవల గావించబడిన పొగాకు చట్టంవల్ల రైతులకు, పొగాకు వ్యాపారస్తులకు, పొగపీల్చేవారికి పేద ప్రజలకు విశేషంగా నష్టంకలుగుతోంది.

దీని ప్రకారం, రైతు పొగాకు క్యూరు అయినవెంటనే పన్ను చెల్లించడం గాని, లేదా బాండెడ్‌వేర్‌హౌసులో పెట్టడంగాని, చేయాలి. పన్ను చెల్లించి తన స్వంతయింట్లో ఉంచుకున్నా, దాంకు వ్రాసి ఇవ్వాలి. అయింటి ఇతర భాగాలలో ఏమేమి ఉన్నదీ, వివరాలివ్వాలి. సామాన్య రైతు దాండ్లు వ్రాసి యిచ్చుటకు హామీదార్లను తెచ్చుకోవటం దుర్లభం. జూన్ 30 తరువాత పబ్లిక్ బాండెడ్‌వేర్‌హౌసులో ఉంచవలెనట. అదనంగా అద్దెలభారంతో రైతునుకృంగదీయడమే కనుక, యీ పద్ధతిని ప్రభుత్వం రద్దుచేసి, దానిస్థానే, రైతు తన స్టాకును ఎక్కడ ఎంత ఉంచినదీ ఆ సరుకు తెలియపరుస్తే చాలునని విధించాలి. రైతు తన పొగాకును అమ్ముకొనేవరకూ తన యింట్లో ఉంచుకున్నప్పుడు, బాండ్లు వ్రాసి ఇవ్వవలెననే నిబంధన ఉండకూడదు.

రైతు నారుపెంచునది మొదలు, సరకును అమ్ముకొనే వరకూ అనేక రకాలైన లెక్కలుంచాలని చట్టంలో శాసించబడింది. మన దేశంలో 100 కి 90 మందికి పైగా రైతులకు చదువురాదు. అట్టివారికి యీ నిబంధన ఎంతైనా బాధకరం. కాబట్టి, ప్రతి రైతుకు లైసెన్సును ఉచితంగా యిచ్చి, పండిన పొగాకు ఎంత అయినదీ తాళ్ళ మదింపును ఉజ్జాయింపుగా తెలియపరిస్తే చాలునని సవరణ చేయవలసివుంది.

పొగాకును స్వయంగా క్యూరుచేసుకొన్న రైతు, దాన్ని అమ్మేటప్పుడు 10 రోజులు ముందుగా తెలియపరచి, ఆఫీసరు నిర్ణయించిన పన్ను చెల్లించాలనీ, అట్లా చెల్లించనిచో రు 1000 జరిమానా, 6 నెలల శిక్ష విధించబడుతుందనీ, లేక సరుకుమొత్తం స్వాధీనపరచుకో బడుతుందనీ, చట్టంలోఉంది ఆ పదిరోజులలో సొమ్ముదొరక్క రైతు పన్ను చెల్లించలేకపోవచ్చును. కాబట్టి, జరిమానా - 6 నెలల శిక్ష విబంధనను తొలగించవలసి వుంది.

ప్రభుత్వం పొగాకుమీద పన్ను విధించడంలో తూకాన్నిబట్టి, పొగాకు ఉపయోగాన్నిబట్టి, పొగాకును అనేక గ్రేడ్లుగా విభజించి ఒక్కొక్క గ్రేడుకు పౌను 1 కి రు 1-12-0 మొదలు 0-1-0 వరకూ పన్ను విధించారు. ఇందువల్ల కొన్నిరకాల నాసి పొగాకుమీద, ముఖ్యంగా చుట్టలకు వాడబడు ఎండువట్టినియాపై కూడా, పౌను 1 కి 0-6-0 చొప్పున పన్ను పడింది పైగా ఈ పొగాకు రకాలలో వచ్చేగుల్ల, బూర, ముక్క, మొదలైనవాటిని తూకంనుండి మినహాయించలేదు. ఎక్కువ నాసిరకం వంటి గుల్లకుకూడా హెచ్చుపన్ను పడుతుంది. కాబట్టి, రకాన్నిబట్టి, ధరనుబట్టి పన్నువిధించాలి పన్నుభారం అధికమై, అసలు ఉత్పత్తికే దెబ్బ తగలకుండా ప్రభుత్వం యీక్రింది సవరణలను చేయాలి.

సవరణలు

పొగాకు సరుకుయొక్క కనీస—గరిష్ఠ ధరలను నిర్ణయించాలి. ఈ అక్టు అమలులోకి రాకపూర్వం, అనగా ఫిబ్రవరి 1943 కి పూర్వం ఉన్న ధరలు కనీసధరలుగా నిర్ణయించబడాలి. ఏరకం పొగాకుమీద అయినా ధరనుబట్టి పన్ను విధించాలి. అక్టులోవున్న పన్నురేట్లను అధిక ధరల పొగాకుపై విధించబడినవిగా పరిగణించి, ఆ యా ధరల కనుగుణ్యంగా తక్కువరకం పొగాకుమీద తక్కువపన్ను విధించాలి.

ఒకపర్యాయం పొగాకుమీద పన్ను విధించబడిన తర్వాత చుట్టలమీద మళ్ళీ పన్ను విధించుట అన్యాయం. ఇందువల్ల ముఖ్యంగా దెబ్బతినేది జీవితంలో ఒకే ఒక విలాసవస్తువుగా చుట్టను ఉపయోగించు పేద ప్రజలు, చిన్నచిన్న వ్యాపారస్తులు. కాబట్టి చుట్టలపై పన్ను ఉండరాదు.

మన మద్రాసు రాష్ట్రంలో పొగాకుపై యిదివరకే పొగాకుపన్ను, అమ్మకపు పన్ను, మార్కెటింగు ఫీజు ఉన్నాయి. వీటికితోడు ఇండియా ప్రభుత్వం విధించిన కొత్త పన్ను రైతును మరింత క్రుంగదీస్తుంది. కాబట్టి, ఇండియాప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికీ, మార్కెటింగ్ బోర్డులకూ, యీపన్నువల్ల వచ్చే ఆదాయంలోనుండి వివాళా లివ్వాలి. మద్రాసు ప్రభుత్వం తన పొగాకు పన్నును, మార్కెటింగ్ ఫీజులను రద్దుచేయాలి.

రైతుల అధీనంలో లేని కారణంవల్ల సరుకు నష్టమైనప్పుడు కలెక్టరు విచక్షణపై పన్ను మినహాయించబడునని చట్టంలో వుంది. తప్పనిసరిగా మినహాయించాలని ఉండాలి.

సరుకును ఒక వేర్‌హౌసునుండి మరొక వేర్‌హౌసుకు మార్చినప్పుడున్నూ, ఒకరు మరొకరికి అమ్మినప్పుడున్నూ, ఈవిధంగా అనేకసార్లు స్టాంపుడ్యూటీ తగులుతుంది. ప్రభుత్వం ఈ అక్టును ప్యాసుచేయుటలో ఆదాయం వచ్చుటకై (రూ. 10½ కోట్లు) ఈ ఎక్సైజుడ్యూటీని విధిస్తున్నామని చెప్పింది. కాని, అధికమైన యీస్టాంపుడ్యూటీలు పైఉద్దేశానికి భిన్నం. ఈనిబంధనను, కేవలం ఇండెమ్నిటీ బాండులను వ్రాసి యిస్తే సరిపోవునని సవరించాలి.

రైతులు తమ సొంతఉపయోగానికై ఒక్కొక్కమనిషి సంవత్సరానికి 24 వీశెలు పొగాకు విల్వఉంచుకొనే హక్కు ఉండేటట్లు అక్టులో సవరణ చేయబడాలి.

పొగాకు పండిన మరుసటి సంవత్సరం జూన్ 30 కి తర్వాత పన్ను చెల్లించని రైతు తన స్వంత ఇంటిలో ఉంచుకోరాదనే నిబంధనను తొలగించాలి. దీనివల్ల రైతుకు అనవసరమైన బాడుగలు, అద్దెలు, తగులుతాయి.

సరకును క్యూరింగు చేసిన ప్రదేశంనుండి మరొకచోటికి తీసుకొనివెళ్లినపుడు యివ్వబడు టి. పి. 3 ఫారాలన్నింటికీ లెక్క చెప్పకపోతే, రు 2000 లు జరిమానా విధించబడునని యున్నది. గట్టి ఇండ్లు—ఏద్దెలు లేనట్టి, చదువురానట్టి, రైతులు యిందువల్ల విశేష నష్టాన్ని పొందుతారు. అందువల్ల యీ శిక్షకు సంబంధించిన క్లాజును తొలగించాలి.

పై సవరణలను అక్టులో ప్రవేశపెట్టునట్లు ప్రజాసంస్థలన్నీ ప్రభుత్వం మీద ఒత్తిడి తేవలెనని కోరుచున్నాం.

—ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ తీర్మానంలోని ప్రధాన భాగాలు.

[పై తీర్మానంతో మేము ఏకీభవించుచున్నాం. 28-4-43 సంచికలో ప్రచురించబడిన సంపాదకీయానికి బదులు యీ వ్యాసమే సరియైనదని పాఠకులు గ్రహించవలెను.

—సంపాదకవర్గం.]

చిన్న కథ

★ వీరమరణం ★

రష్యన్‌మూలం
కె. సిమొనావ్

అది శత్రు శ్రేణులకు వెనుక ప్రదేశం. గాలి తీవ్రంగా వీస్తూంది. తెరిపిలేకుండా మంచు కురుస్తూంది. భూమంతా మంచుతో కప్పేసి వుంది.

రష్యన్ స్కౌట్లు ఒక సంతెనను పేలగొట్టి, తిరిగి తమ సదనవైపు వెళ్ళిపోతున్నారు కొండల నిండా మంచే. అందువల్ల వారు మోకాళ్లపై దేకుతుంటూ కొండలను దాటవలసివస్తూంది జర్మన్లు వారిని వెంట తరుముతున్నారు. ఆకొండల్లో, దట్టంగా వున్న మంచులో, ఇప్పుడు కనపించిన జాడ, మరోక్షణానికి మాయమయిపోతూంది. అయినా జర్మన్లు, తోడేళ్ళలాగా వీరి వెంట తరుముకొస్తున్నారు

• • •

వచ్చిన పని బాగానే జరిగిపోయింది; ఆ స్కౌట్లు తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. కాని, లెఫ్టినెంట్ ఎర్మొలావ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎన్నోసార్లు మృత్యుముఖంనుండి వెంట్రుకవాసిలో తప్పించుకున్నాడు, ఎర్మొలావ్. కాని, ఈసారి తుపాకి దెబ్బకు గురి అయ్యి, అతని రెండు మోకాళ్లూ విరిగిపోయాయి. నిలువునా నేలకూలిపోయాడు. మోచేతులపై ఆనుకొని దాహం అడిగాడు. రెండు గుటకలు వేసి, చితికిపోయిన తనకాళ్ళను, అర్ధ క్షణము సాగును, చూసుకున్నాడు. తన స్థితిని గ్రహించుకున్నాడు. తన పక్కన వదిలిపొమ్మని మిత్రులను కోరాడు.

అతని కోరిక న్యాయమైనదే నని మిత్రులు గుర్తించారు. కాని, మాతృదేశ విముక్తికొరకు, ప్రాణాలకు తెగించి జరిపిన లెక్కలేని సాహసకృత్యాల్లో, తమ కామ్రేడ్—చేరులార అతన్ని ఎలా విడిచిపోగలరు? దళాధిపతి ఉత్తరువుమీద; ఐదుగురు చొప్పున వంతులు వేసికొని ఎర్మొలావ్‌ను మోసుకొనిపోవడం ప్రారంభించారు.

• • •

వేటకుక్కల్లాగా జర్మన్లు తరుముకొస్తున్నారు. వెనుక కావలావుంచిన స్కౌట్లు మరతుపాకులతో జర్మన్లను అడ్డగిస్తున్నారు. ఇలా రెండుగంటలు గడచింది. మన స్కౌట్లప్రయాణం వడిగా సాగడంలేదు. జర్మన్లు దగ్గరపడుతున్నారు. పరిస్థితి ప్రమాదకరమవుతూంది.

ఎర్మొలావ్ దళాధిపతిని దగ్గరకు పిలిచాడు "పనిచేసే విధం ఇదికాదు. ఇలా అయితే, మీరు అంతా నాశనం చేస్తారు. నన్ను మోస్తూ ఆలస్యంచేయడం నిజంగా ద్రోహం" అని కోపంతో, ఖచ్చితంగా చెప్పాడు. అతనికళ్ళు మూతలుపడ్డాయి. మరేమీ అనలేకపోయాడు.

దళాధిపతి అంతా అర్థంచేసుకున్నాడు "ద్రోహం" అనే మాటను ఉద్దేశపూర్వకంగానే ఉపయోగించాడని గ్రహించాడు. ఎర్మొలావ్, తన కోరికప్రకారం వేయింపకోడానికే అంత కఠినంగా చెప్పాడని అతనికి తెలుసును.

కాని, అతికఠోరమైన ఆ కోర్కెను నెరవేర్చడం ఎలా?

తప్పదు—వేరే దారిలేదు. రాతిబండలతో నిండిన ఒక కొండను దాటగానే, ఎర్మొలావ్‌ను దించమని దళాధిపతి ఉత్తరువిచ్చాడు. మంచుపైన డేరా పరచి, అతనిని కూర్చోబెట్టారు. తక్కినవారి సంచులను తూడుకు పొగిపొమ్మన్నాడు దళాధిపతి వారు వెళ్ళిన తరువాత తన సంచిని విప్పి, ఆహారమున్న డబ్బిని పైకి తీశాడు. కత్తితో మూత తెరచి, ఎర్మొలావ్‌కి ఎడమప్రక్కగా, చేతికందేలా ఉంచాడు. ఎర్మొలావ్ రివాల్వరును పైకితీసి, కుడిచేతికి అందుబాట్లో ఉంచాడు.

ఎంతో వినయంతోను, ప్రేమతోను, ఎర్మొలావ్ దళాధిపతిని తేరిపారచూశాడు. అతను సతతకన్నీరులో లాగా దారికి అనుకొని కూర్చున్నాడు. దళాధిపతి కూడా ఆ వీరుని మనసార, తుదిసారి చూశాడు. "ఇంక సెలవు" అని చేతిని అందించాడు. ఎర్మొలావ్ గట్టిగా కరస్పర్శచేశాడు.

• • •

దళాధిపతి కలవుతీసుకొని, వెనుదిరిగి మాటకుండా వెళ్ళిపోయాడు; చూస్తూండగానే ఆ మంచులో కలిసిపోయాడు. తాను జీవించి వుండగా చూచిన కడసారి వ్యక్తి అతనే అనుకున్నాడు ఎర్మొలావ్.

ఎర్మొలావ్ బాధ మితిమీరిపోతూంది. భరించలేక ప్రాణం తీసుకోవాలనుకున్నాడు. కాని, త్వరలోనే జర్మను లక్కడికి రావచ్చును వారిచని పట్టకుండానే చనిపోవడమా, అనుకున్నా డాయోధుడు. తనింకా బ్రతికుండి బాధపడుతున్నాడనే చింత ముందుపోతున్న తనమిత్రులకు కలుగకుండా చేయడంకోసం, రివాల్వరు తీసి ఒకసారి గాలిలోకి పేల్చాడు. మిత్రులాశబ్దం విని అంతా అయిపోయిందనుకుంటారని ఆలాచేశాడు.

ఇక జర్మనుల నెదుర్కోడానికి సిద్ధపడ్డాడు. సులభంగా రివాల్వరును కాల్చగలశక్తి తనకింకా వున్నందుకు మురిసిపోయాడు. మళ్ళీ రివాల్వరు తీసి, మంచులో నుంచి పైకి పొడుచుకొనివచ్చిన ఒక మొక్కకు గురిచూశాడు అతని చేయి ఏమాత్రమూ వణకలేదు.

మంచు కురుస్తూనేవుంది. తెల్లగా మంచువలె పాలిపోయిన మేఘాలతో ఆకాశం ఆవృతమైవుంది. సంధ్యచీకట్లు అలుముకొంటున్నాయి.

ఇక కొద్దిసేపటికి జర్మను లక్కడికి చేరుకొంటారని స్కౌట్లకున్న అనుభవంతో ఎర్మొలావ్ అంచనా వేశాడు. వారెంతదూరంలో వుండగా తనను చూడగలుగుతారనేదే ఇప్పు డతని ప్రశ్న. 30 గజాలలో వుండగా తాము గురిచూసి కొట్టగలడు. మంచు ఇంకా ఇలాగే వుంటుందో వుండదో, అని ఆకాశంవైపు చూశాడు.

• • •

అత డొక్కడే, ఒంటరిగా వున్నాడక్కడ. తనకు సాయపడగలవా రెవ్వరూ లేరు. కామ్రేడ్సుగాని, మిత్రులుగాని, తండ్రిగాని ఎవ్వరూ లేరు.

తండ్రి—ఇప్పుడెక్కడున్నాడో తన తండ్రి! సైన్యాధిపతి కంచకంలో వుండగా తన తండ్రిని కడసారి చూశాడు. కండ్లు మూసుకొని, అదృశ్యం జ్ఞాపకం తెచ్చుకున్నాడు సిగరెట్టు పీలుస్తూ, ఫిరంగుల లక్ష్యలను పరీక్షిస్తున్నాడు — స్కౌట్లు సరిగా పనిచేయడం లేదని కోపంతో, తలెత్తకుండానే వినుక్కుంటున్నాడు తన తండ్రి. ఆదృశ్యమంతా కళ్ళకు కట్టినట్లయింది. గతనెలలో స్కౌట్లు శత్రు ఫిరంగిస్థానాలను నాలుగింటిని కనిపెట్టారు. ఎర్మొలావ్ తన కర్తవ్యాన్ని నెరవేర్చాడని తండ్రికి తెలుసు. అందుకు తండ్రి సంతృప్తి చెందాడనీ, అయినా కుమారునియెడల తన కున్న ప్రేమను లోలోపలే దాచుకోవడంకోసం తండ్రి అలా వినుక్కున్నట్లు నటిస్తున్నాడనీ ఎర్మొలావ్‌కి తెలుసు.

తండ్రికీ తనకూ మధ్య జరిగిన అనేక సంఘటనలు ఎర్మొలావ్ కళ్ళముందు తేలిపోతున్నాయి తాను కుర్రవాడుగావున్నప్పుడు ఒకనాడు గుర్రంపైనుంచి పడ్డాడు. తండ్రి కొంచమైనా విచారాన్ని వెల్లడించలేదు. పైగా చీవాట్లు పెట్టాడు. సైనికపాఠశాలలో తండ్రి ఉపాధ్యాయుడుగా వుండేవాడు. ఒకనాడు ప్రాక్టీసులో కొడుకు తండ్రిని ఓడించాడు. అందుకు ముసలాడెంతో మురిసిపోయాడు. అనాడు భోజనసమయంలో, తల్లినిపిలిచి, రెండుగ్లాసుల్లో ఇద్దరు మగవారికి ద్రాక్షసారా వుంచమని చిరునవ్వుతో చెప్పాడు. తండ్రి తనను ఎప్పుడూ కట్టుబాట్లలో వుంచేవాడు ఇతరుల ఎదుట ఎప్పుడూ చీవాట్లు పెట్టేవాడు పొగడటం చాల అరుదు ముఖం యెదుట ఎన్నడూ మెచ్చుకోలేదు. పైకి ఇలా వున్నా, తనంటే తండ్రికి అగాధమైనప్రేమ అని ఎర్మొలావ్‌కి స్పష్టంగా తెలుసును.

ఎర్మొలావ్‌కి జీవించి ఉండగల ఘడియలు ఇక ఎన్నో లేవు ఆసమయంలో తన తండ్రి ప్రేమ జ్ఞప్తికి వచ్చింది తల్లిమీదకూడా ప్రేమే. కాని, అమ్మ ప్రియమైన చేతులుగాని, ఆలసట తెలిపే అమె చిరునవ్వుగాని, విచారంతో ఉన్నప్పుడు గుంటలుపడే అమె కండ్లుగాని—ఇవేవీ అతని కపుడు జ్ఞాపకం రాలేదు. అదంతా ఎంతోకాలం క్రింద గడచిపోయిందిగానూ, ప్రస్తుతం జరిగేదానితో ఏలాంటి సంబంధం లేనిదానిగానూ, తోచింది. ఇప్పుడు తండ్రిని జ్ఞాపకం చేసుకోవడంలో ఎంతో గొప్పతనం వుంది

ఈనాడు, కాళ్ళు దుర్భరమైన బాధ కలిగిస్తున్నా లక్ష్యపెట్టక, చేతిప్రక్కన రివాల్వరు పెట్టుకొని శత్రువును చంపడంకోసం కాచుకొని వుండగల్గుతున్నాడంటే—అదంతా తన తండ్రి తన కిచ్చిన శిక్షణ ప్రభావమే. అందుకే, ఆ ఆఖరు ఘడియల్లో ఎర్మొలావ్‌కి తండ్రి జ్ఞప్తికి వచ్చాడు.

• • •

ఆకస్మిక చావు నెదుర్కోవలసి వస్తుందనే ఆలోచన ఎర్మొలావ్‌కి కొత్తకాదు. అత నిదివరకు పదకొండుసార్లు స్కౌటుపనిమీద శత్రు సంతుల్లోకి వెళ్లాడు. నాలుగేళ్లవయసునుంచి తండ్రితో సైనిక శిబిరాలకు వెళ్తుండేవాడు తాను గుర్రంపైనుంచి పడినప్పుడు తండ్రి విచారించలేదు; తండ్రిని తాను ఓడించినప్పుడు తనను మెచ్చుకున్నాడు. [illegible] వీరమరణానికి గురి కానుందనే సంగతి తండ్రి తెలిసే వుంటుందనుకున్నాడు

కండ్లుతెరచి ఎర్మొలావ్ అన్నివైపులా చూశాడు. మంచు ఎప్పటిలాగానే కురుస్తూంది. అతని [illegible] మంచులో మునిగిపోయి వున్నాయి తాను [illegible] పిల్లవాడినయినా అనుకున్నాడు [illegible] తాను పండుకున్నట్లు, తనపైన వున్నది [illegible] తన తల్లినప్పి [illegible] తలప్పటి [illegible] వట్లు, భావించుకున్నాడు.

రక్తస్రావం మూలాన ఎర్మొలావ్‌కి [illegible] అశాంతమయింది. మగతరాకుండా చేసుకోవాలి. లేకపోతే జర్మన్లకోసం కాచుకొని వుండడమే [illegible] అవుతుంది. అందుకోసం, చితికిపోయిన [illegible] వంత గాజదిల్చాడు. భీకరమైన నొప్పి [illegible] మగత పటాపంచలైపోయింది.

• • •

ఎర్మొలావ్ వాళ్ళంతా చెవులు చేసుకొని విన్నాడు. కుడివైపున కొండపైనుంచి ఏదో కదలిన శబ్దం వినిపించింది. "భలే! భలే! ఎంతవేగంగా [illegible] చిక్కుతూంది!" అని సంతోషించాడు, [illegible] డబ్బిని బోర్లించి, కుడి మోచేతి కింద ఆనుగా [illegible] కున్నాడు. దానివల్ల చెయ్యి ఎత్తుగాను, స్థిరంగాను వుంది. శబ్దం ఇంకా దగ్గరకు వచ్చింది. [illegible] విచ్ఛిన్నంగా, చాల తొందరపాటుగా, వస్తున్నారు [illegible] మరి, తాను ఒంటరిగా ఉన్నాడే! ఇంకా [illegible] కామ్రేడ్సు వున్నట్లయితే ఎంత మజాగా వుండేది!

"ఇక అంతా ఒక నిమిషంలో ముగిసిపోతుంది. ఏమి జరిగిందో ఎవ్వరికి తెలియదు. ఆఖరుకు నాన్నకూడా తెలియదు," అని ఎర్మొలావ్ అనుకున్నాడు. "నాన్నా, వింటున్నావా!" అని అరవాలనుకున్నాడు.

ఎర్మొలావ్ తన మోచేతిని దబ్బిమీద [illegible] ఆనించాడు. జర్మన్లు వస్తున్నబాట తనకు కొంచెం కుడివైపుగా పోతూంది. అందరికన్నా ముందు వస్తున్నవాడు తనను చూడకుండానే దాటిపోయాడు. రెండోవాడు గుర్రపురౌతు దరించేకోటును తొడుక్కున్నాడు: తుపాకి భుజాన వేలాడుతూంది. కొంచెం వంగి నడుస్తున్నాడు ఆకస్మికంగా ఎర్మొలావ్ వైపు చూశాడు చూచి "హే" అని అరిచాడు. అరవడమే తడవుగా, ఎర్మొలావ్ గురిచూచి కాల్చాడు. ఆ దెబ్బకి ఎర్మొలావ్ చేయి డబ్బిమీదనుంచి జారిపోయింది. శవంమీద మళ్ళీ మోచేతిని డబ్బిమీద ఆనించాడు. ఈలోగా ఈ ప్రేలుడు, అంతకుముందు ఆ చచ్చిన జర్మనీవాడు అరిచిన అరుపు, వాడు కూలబడ్డ శబ్దం—ఇదంతా విని, ముందుకు పోయిన జర్మన్ వెనక్కి తిరిగి చూశాడు. వాడు అదాటుడిగా తుపాకి ఊడదీయడంలో, అది కోటు బెల్టుకు పట్టుకుంది. అలాంటప్పుడు వాడిని సునాయాసంగా కాల్చేయవచ్చును. కాని, ఎర్మొలావ్ అపని చేయలేదు. వాడు మెడ పట్టీ తొలగించుకొని, తుపాకి చేతిలోకి తెచ్చుకొని, గురిచూచేవరకు, ఎర్మొలావ్ దీర్ఘంగా వ్యవధి ఇచ్చాడు. జర్మనీవాడు కాల్చబోయే సమయంలో ఎర్మొలావ్ వాణ్ణి కాల్చేశాడు. వాడి చేతిలోనుంచి తుపాకి కూలిపోయింది: దానితోపాటు వాడూ రెండడుగులు వేసి కూలిపోయాడు. వాడి చేతులు ఎర్మొలావ్ కాళ్లకు తాకుతున్నాయా అన్నంత దగ్గరగా వున్నాయి.

• • •

లోయ అవతలనుంచి ఎన్నో రూపాలు దగ్గరకువస్తున్నట్లుగా కనపించింది. అవన్నీ ఏదో లీలగా కనిపిస్తూ వుంది. ఎర్మొలావ్‌కు క్రమంగా స్మృతితప్పిపోతూంది. ప్రాణాలతో అతను జర్మన్ల చేతుల్లో పడదలచుకోలేదు ఆఖరు గుండు తనకోసమే వినియోగించుకోవాలి. అదే తన జీవితంలో ఆఖరు ఘడియ.... అమ్మ జ్ఞాపకం వచ్చింది. తన జుట్టును, ముఖాన్ని తనివితీర, లెక్కలేనన్నిసార్లు ముద్దాడిన దృశ్యం కళ్లకు కట్టినట్లైంది.

తన రివాల్వరును ఎడమచెవి క్రిందుగా, గుండెకు గురి పెట్టాడు—ఆఖరు గుండు ప్రేలింది—ఆ అదురుకు చేయి జారి మంచులో పడింది. కాని, తుపాకి పట్టు మాత్రం వదలలేదు.

కరువు

వట్టికొండ రామకోటయ్య

(ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం)

కరువు బాధకు కారణేమన్నా!
ధాన్యాదులకును,
ధరలునధికం బాయెనోరన్నా!
మరుగుబెట్టి రైతునుండి
సరుకునంత షాహుకార్తన
పరము జేసుక గూరుచుండెను
కరువుగాకింకేమి యున్నది॥ కరువు॥

మూడుతవ్వల బియ్యమోరన్నా!
రూపాయి యొకటికి
కూడుమెట్లు దొరుకుమందన్నా!
మూడుతవ్వలు కందులంట
మూడు సోలలు గోధుమలు
మూడ కొన్నలు రెండుతవ్వెడు
నేడు నెయ్యి రెండు గిద్దలు॥ కరువు॥

పొట్టనిండా కూడులేదన్నా!
ఒకవేళ సున్నా
కట్టుబట్ట దొరకబోదన్నా!
కట్టుబట్టకు రోజురోజు
దిట్టముగను ధరలు పెరిగెను
తుట్టతుదకు ప్రాణఘానము -
లెట్టునిల్చునో? తెలియకున్నది॥ కరువు॥

బక్కకూలీ రైతుగడనన్నా!
యీ షాహుకారులు -
బొక్కసమ్ముల నింపిరోరన్నా!
రొక్కమిచ్చి ధాన్యమడిగిన
నొక్కదైనను యివ్వరాయెను -
రెక్కవిరిచి పనులజేసియు -
దొక్కరెండుచు నుండవలెనా॥ కరువు॥

ధరలగంబ్రోత్సేసినారన్నా:
తిరిగి ప్రభుత్వమె -
ధరలబెంచి కొన్నదోరన్నా!
ధరలబెంచి మోసగించి
సరుకునంతా లాగుకుంధిన
కరువుకొట్లకు షాహుకార్లు
దొంకవిచ్చుట దుర్లక్షణము॥ కరువు॥

కరువుకొట్ల కిప్పించులాగన్నా!
యీ ప్రభుత్వాన్ని
పెరువకను మన మడుగవలెనన్నా!
కరువుకొట్లను బెట్టి లీకలం -
బడుగుబాటుల దెలిసికొని ప్రతి
సరుకున్వల్పపు ధరలకిచ్చి
కరువు బాధలనుండి దాటుడు॥ కరువు॥

★ మన రాజకీయాలు

బర్మాలో మళ్ళీ యుద్ధం ప్రారంభమయింది. కడపటి వార్తల ప్రకారం, బెంగాల్ సరిహద్దుకు సుమారు 80 మైళ్ళ దూరంలో వున్న బుతీడాంగ్ ప్రాంతంలో జపాన్ సేనలు ముందుకు తోసుకొస్తున్నాయి. అక్కడి బ్రిటిష్ స్థావరాలకు ప్రమాదపరిస్థితి యేర్పడిందని ప్రభుత్వ ప్రకటన (8—5—43) తెల్పుతోంది. సాధారణంగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్థించే "టైమ్సు" పత్రిక (లండన్) సహితం తన సంపాదకీయంలో అరకాన్ పోరాటంయొక్క ఫలితాలు ఎక్కువ ఆశాభంగాన్ని కల్గించుతున్నాయనీ, సాధ్యమైనంతత్వరలో మిత్రరాజ్యాలు ఎదురుదాడి ప్రారంభించవలసిందనీ హెచ్చరించింది. పార్లమెంటులో గ్రావిల్ అను స్వతంత్రసభ్యుడు మాట్లాడుతూ, బర్మా రంగం "మన స్మృతిపథంలో లేని రంగం" అని వర్ణించాడు.

కత్తి విడిచి సాము!

బర్మారంగం యింత అసంతృప్తికరంగా పరిణమించడానికి కారణం ఏమిటి? ఆయుధబలం తగినంత లేకనా? కాదు. సైనికులు పిరికిపందలా? కాదు. దాడిచేసే విమానబలం లేకనా? అదీ కాదు. బర్మా—ఇండియా ప్రజల సహకారంతో నిమిత్తం లేకుండా...

"ఎక్కడున్నావు గొంగళీ?"

"ట్యూనిస్‌లో కొండలు, గనులు స్వాధీనమయాయి — అలాగే అమెరీకూడా...."

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

"ఆకలి, ఆకలి, మండే ఆకలి!"

నిరంకుశాధికారులు రాజకీయ రంగంలో ఎంత దివాళాకోరుపద్ధతి నవలంబిస్తున్నారో, ఆహారసమస్యను పరిష్కరించడంలో కూడా అంతే అసమర్థతను చూపుతున్నారు. ఇండియా ప్రభుత్వ సభ్యుడు, సర్ జోగేంద్రసింగ్, ఢిల్లీలో పత్రికా విలేఖరుల యెదుట ప్రసంగిస్తూ, గత సంవత్సరంలో పునాసపంట (ఖరీఫ్) 81 లక్షల యకరాలలోను, గోధుమ 10 లక్షల యకరాలలోను, అధికంగా పండిందనీ; ధాన్యం మన పాయింది ఇతరపంటలన్నీ సంతృప్తికరంగానే ఉన్నాయనీ, తెలియజేశారు. అయినప్పటికీ దేశంలో లక్షలాది ప్రజలు "ఆకలి, ఆకలి మండే ఆకలి!" అని హాహాకారాలు చేస్తున్నారు. దీని అర్థమేమిటి? పండిన ఆహారపదార్థాలను ప్రభుత్వం ఒక సక్రమమైన ప్లాను ప్రకారం ప్రజల కందజేయలేక పోవడమే లాభాలకోరకు విల్వచేసే వ్యాపారస్థులపై తగిన చర్య తీసుకొనక పోవడమే. ధనికులూ - బీదలూ విల్వచేయడంవల్ల యీసమస్య క్లిష్టతరమౌతూందన్నారు. మద్రాసుగవర్నరు ఈపద్ధతిని సమూలంగా నాశనం చెయ్యాలన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలన్నారు. తాము సమస్యను సక్రమపద్ధతిలో పరిష్కరించ పూనుకొంటే, ప్రజ లెందుకు సహకారం చెయ్యరు? బీదలుసహితం విల్వ చేసుకుంటున్నారనడం యదార్థానికి చాలాదూరం.

ప్రజలకు తిండి సప్లయి చేయడంలో ప్రభుత్వ విధానం యిలా ఉంది ఇక గుడ్డ విషయంలో ఎలా వుందో చూదాం. చౌకగా లభిచే స్టాండర్డ్‌బట్ట ఉత్పత్తికి ఇండియా ప్రభుత్వం ఒక స్కీము వేసింది. మద్రాసు ప్రభుత్వం చేనేత పారిశ్రామికులపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు, మగ్గాలమీదనే చౌకబట్టను తయారు చేయిస్తామని ప్రకటించింది. ఈప్రకటన చూచి, మన చేనేత పారిశ్రామిక సంఘంవారు సంతసం వెలిబుచ్చారు. మద్రాసు ప్రభుత్వం త్వరలోనే మరోప్రకటన గావించింది. అందులో, తాము ఇండియాప్రభుత్వంతో సహకారం చేయకపోతే తగినంత చౌకబట్ట లభించదనీ, మగ్గాలమీద నేయబడు చౌకబట్ట ఖరీదు మిల్లుబట్టకంటె కొంచెం అధికంగా ఉంటుందనీ, అయినప్పటికీ ఇప్పటి ఖరీదుకంటె చౌకగా లభిస్తుందనీ, తెలియజేసింది. కాని, నేటి కరువు పరిస్థితుల్లో చేనేతబట్ట యొక్క ఖరీదు, మిల్లుబట్టకంటె ఎంత అధికంగా ఉన్నప్పటికీ, పోటీగా చేనేత పారిశ్రామికులు విలువలేరు మార్కెట్టులో మిల్లుబట్ట, నేతబట్ట, సమానధర కమ్మబడాలని విధిస్తే తప్ప, చేనేత పారిశ్రామికులకు జీవనాధారం లభించదు. నూలు ధరల కంట్రోలు విధానం కూడా చేనేత పారిశ్రామికులకు సహాయం చేసేదిగా వుండాలి. నూలును అధిక ధరలకు కొని, బట్టను చౌకగా అమ్మడం సాధ్యంకాదు. ఇట్టి విధానం అవలంబించబడితేనే ప్రజాసామాన్యానికి చౌకబట్ట, చేనేత పారిశ్రామికులకు జీవనాధారం, లభిస్తాయి. చేనేత పారిశ్రామికులపట్ల మద్రాసు ప్రభుత్వం చూపే సవతితల్లి ప్రేమ ఇప్పు డందరికీ వెల్లడి అయింది.

కర్నూలు తహసీల్‌దారు పంథా

కర్నూలు ప్రజలకు తిండిలేక, 4 సార్లు దోపిడ్లు జరిగి నప్పటికీ, అప్పటి స్థానికాధికారుల ప్రవర్తన ఏమాత్రమూ సంతృప్తికరంగా లేదు. కర్నూలు తహసీల్దారు ... తెలుపలేదు. ప్రభుత్వోద్యోగి యొక్క ఆకలి, సాధారణ మానవుని ఆకలికంటె 10 రెట్లు ఎక్కువ అని కర్నూలు తహసీల్దారు అభిప్రాయమా? ఇట్టి పంథా వల్ల ప్రజలసహకారం ఎలా లభించుతుంది?

విపరీతమైన నూలుధరలు

కాని, మద్రాసు మిల్లుయజమానులు నూలు ధర ... యాయి. ఈవిధంగా మద్రాసు యూరపియన్ మిల్లు యజమానులు, లోకవ్యాపారస్థులు, అవలంబించుతూన్న కుతంత్రాలను మద్రాసు ప్రభుత్వం అరికట్టవలసి యుంది.

ఐక్యతతో అనుకూల శక్తులు

బ్రిటన్, అమెరికాలలో

బెజవాడలో హిందూ - ముస్లిం కలహం

6-5—43 వ తేదీ సాయంకాలం అరండల్ పేటలో వీధి పంపులవద్ద, సారాయి దుకాణంవద్ద, బయల్దేరిన ఘర్షణ హిందూ మహమ్మదీయ కలహంగా మారింది. 15 లేక 20 మందికి బలమైన దెబ్బలు తగిలాయి. బజార్లలో ఉద్రేకులైన ప్రజలు కర్రలతో తిరగడం ప్రారంభించారు.

స్థానిక కమ్యూనిస్టు కమిటీకి యీ వార్త చేరిన వెంటనే సమావేశమై, 60 మంది ప్రజారక్షణ దళ వాలంటీర్లను ప్రతిపేటకు పంపించింది. వీరు రాత్రి తెల్లవార్లూ అన్ని పేటలలోను శాంతిని కాపాడుతూ, ప్రజలకు కొట్లాటలవల్ల వచ్చే దుష్ఫలితాలను గూర్చి నచ్చచెప్పారు. మామూలుగా 11 గంటలకు ఆర్పి వేయవలసిన లైట్లను ఆర్పివేయకుండా ఉంచేటట్లు చూచారు. మరునాడు సిటీ కమ్యూనిస్టు కమిటీ తరఫున, వివిధ కార్మిక సంస్థల తరఫున ఒక కరపత్రం అచ్చువేసి 3,000 కాపీలు అన్ని పేటలలోను పంచి పెట్టారు. ఆ సాయంత్రం పట్టణమంతా 144 వ సెక్షన్ జారీ చేయబడింది. పోలీసులు దీని ఆధారంతో కొన్నిచోట్ల లాఠీచార్జీలు చేశారు.

కొందరు కులతత్వవాదులు ప్రజల ఉద్రేకాన్ని ఆధారంగా తీసుకొని, హిందూ - ముస్లిం వైషమ్యాలను ఇంకా పెంచడానికి ప్రయత్నించారు. వీరి ప్రయత్నాలను భగ్నంచేయడానికి ప్రజారక్షణదళం విరివిగా ప్రచారం సాగించింది.

8 వ తేదీని కమ్యూనిస్టు పార్టీ నాయకులు స్థానిక ముస్లింలీగ్ నాయకులవద్దకు, బార్ ఎసోసియేషన్ వద్దకు, మ్యునిసిపల్ అధికార్లవద్దకు, వెళ్ళి పట్టణంలో శాంతిని నెలకొల్పడానికి కృషిచేసేటట్లు ఒప్పించారు. హిందూ - ముస్లిం పురప్రముఖుల సంయుక్త సమావేశం జరుపుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

10—5—43

జపాన్‌దాడి జరిగితే

ప్రపంచ యుద్ధసమీక్ష

ట్యూనీషియా యుద్ధం ముగిసింది

వెంటనే యూరప్‌లో యుద్ధం ప్రారంభించాలి

— కామ్రేడ్ తాపీ మోహన్‌రావ్

మొన్న ఏడవ తేదీని ట్యూనిస్, బిజర్టా, నగరాలు మిత్రరాజ్య సేనలు వశమయాయి. ఆమరునాడు పాంట్‌డుఫాన్‌నగరం వీరి చేతికి చిక్కింది. శత్రుసేనలు బాన్‌ద్వీపకల్పం (ట్యునిస్‌కి తూర్పునున్న మొన) లోకి పారిపోయాయని, మిగిలినవి చెల్లాచెదరయి, మిత్రరాజ్య సేనలమధ్య చిక్కుకున్నాయని వార్తలు. 50 000 నాజీసైనికులు ఖైదీ లయారు. ఇంతత్వరగా ట్యునిస్, బిజర్టా, నగరాలు తమ వశమవుతాయని మిత్రరాజ్య సేనాధిపతులే అనుకోలేదు.

ఈ వారం ఆరంభంలో మాటూర్ నగరం అమెరికా సేనలవశమయింది. బిజర్టా, ట్యునిస్, టబుర్బా, నగరాలకు పోయే మార్గాలు కలిసేచోటు ఇది. దీని ఆక్రమణతో, ఆరంగంలోని అక్షరాజ్య వ్యూహం అంతా వెనక్కి నెట్టివేయడం అయింది. బిజర్టా నగరం పతనం, ట్యునిస్ నగరానికి ప్రమాదం సూచనం, జరిగింది. అదే సమయంలో ఉత్తరాన ఫ్రెంచిసేన ముందుకుపోతూ బిజర్టా నగరానికి 18 మైళ్ళ సమీపానికి చేరుకుంది. బిజర్టాకు దక్షిణాన ఫెర్రీవిల్లి అనే ముఖ్యనగరం వీటి చేతిలో పడడానికి సిద్ధంగా వుంది, అప్పటికి.

కొంచెం దక్షిణంగా టబుర్బా అనే నగరం ... బ్రిటిష్ ప్రథమసైన్యం, ఉత్తరం నుండి అమెరికన్ సైన్యాలు, కమ్ముకొని పోసాగాయి. ... నగరం వీటి వశమయేలా ఉంది. ... దక్షిణాన పాంట్‌డుఫాన్ దగ్గర జర్మన్ సేనలు ... మిత్రరాజ్య సేనలు వాటిని ...

దీనినిబట్టి చూస్తే జర్మన్ సేనానాయకులు అక్కడ పేరుకి కొన్ని దళాలను ఉంచి, ప్రధాన సేనలను అదివరకే అక్కడనుంచి మరొకచోటికి తీసుకుపోయినట్లు కనబడుతుంది. ఈ ప్రధానసేనలు బాన్‌ద్వీపకల్పంలోకి పారిపోయాయనీ; బ్రిటిష్ ప్రథమసైన్యం వీటిని వెంటతరుముతూ అప్పుడే ఈద్వీపకల్పాన్ని చేరుకొందని వార్తలు తెలుపుతున్నాయి. టబుర్బా, పాంట్‌డుఫాన్, రంగాల్లో కొంత శత్రుసైన్యం మిత్రరాజ్య సేనలమధ్య చిక్కుకుందనీ, బ్రిటిష్ అష్టమసైన్యం రంగంలో ఇంకొంత జర్మన్‌సేన ఉందనీ తెలుస్తూంది. ఇవి ఇంకెంతో కాలం మిగలవు. కాని, బాన్ ద్వీపకల్పంలోని సేనలు తప్పించుకొనిపోకుండా చేయాలి. ప్రధాన శత్రు సైన్యాలను రూపు మాపినప్పుడే విజయం సంపూర్ణం కాగలదు.

స్టాలిన్ సందేశం

ట్యునీషియా విజయాలను అభినందిస్తూ స్టాలిన్ రూజువెల్టుకి, చర్చిల్‌కి, ఒక సందేశం పంపాడు. "ఈ విజయం సాధించినందుకు మిమ్మల్ని, మీ సేనల్ని అభినందిస్తున్నాను. ఇంకా కొత్తవిజయాలను మీరు సాధింతురుగాక." అని స్టాలిన్ సందేశం.

ట్యునీషియా యుద్ధం ముగిసింది. ట్యునీషియా తరువాత యూరప్‌లో రెండోరంగం అని రూజువెల్టు, చర్చిలులు ప్రపంచానికి లోగడ చాటారు. "ట్యునీషియా యుద్ధంముగియడంతో మరొక భయంకర యుద్ధం ప్రారంభ మౌతుంద"ని జిరో మొదలైనవారన్నారు.

ఈ మిలిటరీప్లానుల్ని కొనసాగించవలసిన సమయం ...

అప్పటి అంచనాలు

నావొరోసిస్కు మీదికి

నాజీల స్థితి

యూరప్‌లో

సోవియట్ రంగంలో

అఖిలభారత అభ్యుదయ రచయితల మహాసభ


అఖిలభారత అభ్యుదయ రచయితల ... మహాసభ ఈ నెల 22 వ తేదీనుంచి 24 వ తేదీ ... బొంబాయిలో జరుగుతుంది.

అభ్యుదయ రచయితల ఉద్యమం 1936 లో ప్రారంభమయింది. అప్పటినుండి ఇది క్రమక్రమంగా వృద్ధిపొందుతూంది. మొన్న మొన్ననే ఆంధ్రదేశంలో కూడా ఈ ఉద్యమం ప్రారంభమయి అభివృద్ధి పొందుతూంది. యువక రచయితలను ఈ ఉద్యమం ఎక్కువగా ఆకర్షిస్తూంది. ముసలితరంవారుకూడా దీనియెడ సానుభూతి చూపుతున్నారు.

ఇలాంటి పరిస్థితులలో అఖిలభారత మహాసభ యువకులకు, పెద్దవారికి, ఎన్నో కొత్త పోకడలను, ...

ఆసియాలో

... తెరవెనుక జరుగుతూన్న రాజకీయ, మిలిటరీ సంరంభం—పీటిభావం మస్పష్టమే. పసిఫిక్కులో వెంటనే తగినచర్య తీసుకోవాలని అరంగంలోని నాయకుల ఆందోళన హెచ్చుతూంది. 10-5-43



హోటలుకి కూడు - ఇంటికి దీపం

వీటికోసం ప్రజల తహతహ

విశాఖపట్నంలో నిత్యజీవితావసరాల ధరలు యీ మధ్య మరీ విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే. యుద్ధానికి పూర్వం జీవన ప్రమాణం 100 వుంటే ఇప్పుడు 192 వరకూ పెరిగింది. ఇంత పెరుగుదల రాజధానిలో ఎక్కడా లేదు. తక్కువ రకం బియ్యం రు. 1-2-6 కు 4 శేర్లు అమ్ముతున్నారు. ఇక కిరసనాయిలు విషయం. పట్నమంతటికీ 6 షాపులున్నాయి. వేలకొద్ది కార్మికులు [illegible] కిరసనాయిలు షాపులవద్ద నిలబడి, తమ పనులవద్ద హాజరుకాలేకపోతున్నారు. ప్రభుత్వాధికారులు పేద ప్రజలు పడే యీ బాధలు నివారించడానికి తగ్గ చర్య తీసుకోలేదు.

ఇట్టి పరిస్థితులలో, స్థానిక కమ్యూనిస్టు కమిటీ ప్రజలకు నిత్యజీవితావసరాలు చౌకగా లభించేటట్లు ఆందోళన చేస్తోంది. ఏప్రిల్ నెల 7 వ తేదీ మొదలు 10 వ తేదీవరకు 12 వీధి మీటింగులు జరిపింది. వాటికి మొత్తం 1800 మంది హాజరయారు. ఆహార కమిటీల ఆవశ్యకతను గురించి, వాలంటీర్ దళాల నిర్మాణాన్ని గురించి, ప్రజలకు తెలియజేశారు. ఫలితంగా, 285 మంది వాలంటీర్లు ఆహార కమిటీలకు సహాయం చేయడానికి చేర్చారు. వీరిలో 12 గురు స్త్రీ వాలంటీర్లు.

స్థానికాధికారి సహకారం

25-4-43 వ తేదీని బాపట్ల తాలూకా (గుంటూరు జిల్లా) రైతుసంఘ అధ్యక్ష కార్యదర్శులు, పొన్నూరు డెప్యూటీ తహసీల్దారు వద్దకు బ్రాహ్మణ కోడూరు, [illegible] గ్రామ ప్రజలతరఫున రాయబారం వెళ్లారు. కిరసనాయిలు ప్రజలందరికీ సక్రమంగా అమ్మే నిమిత్తం ప్రజా సంఘాలకు లైసెన్సులీయవలసిందనీ, రేషనింగ్ అమలు జరుపవలసిందనీ, కోరారు. అవసరమగినంతమంది గుమస్తాలు లేకపోవుటచే యిట్టియేర్పాట్లు చేయలేకున్నానని డెప్యూటీతహసీల్దారు జవాబిచ్చాడు. వాలంటీర్ల సహకారంతో రేషనింగు ప్రవేశపెట్టవచ్చునని రాయబారవర్గం సూచించగా, తహసీల్దారు సంతోషంతో అంగీకరించారు. కిరసనాయిలు సప్లయికి లెక్కలు ఎలా తీసుకోవాలో ఒక ఫారం చూపించారు. తాను సబ్ కలెక్టరుతో స్వయంగా మాట్లాడి, ప్రజా సంస్థలకు లైసెన్సులు ఇచ్చేటట్లు ఒప్పింపుతానని తెలియజేశారు. వాలంటీర్లు చకచక లెక్కలు తీసుకొంటున్నారు.

లైసెన్సుదారు లొంగక తప్పిందికాదు

బెజవాడ తాలూకాలో గూడెం మాధవరం లైసెన్సుదారు, గ్రామ ప్రజలందరికీ కిరసనాయిలు సమానంగా పోయక, వ్యవసాయ కూలీలకు తక్కువ పోయడం పరిపాటయింది. స్థానిక యువజన సంఘంవారు ఈ అక్రమాన్ని నివారించుటకు లైసెన్సుదారు వద్దకు పోయి, గ్రామస్థులందరికీ సమానంగా కొలవవలసిందని అడిగారు. కాని, రైతులు యిందు కంగీకరించలేదు. దానిపై యువజన సంఘంవారు గ్రామ లెక్కలు తీసుకొని, నెలకు మరో 3 డబ్బాలు వస్తే గ్రామాని కంతటికీ ఒక్కొక్క సీసా చొప్పున లభించగలదనీ, అందుకు పిటీషను పెట్టితిమనీ, యీలోగా కూలీలకు తమతోబాటు సమానంగానే పంచిపెట్టడానికి అంగీకరించవలసిందనీ, కోరారు. రైతులు అంగీకరించారు. లైసెన్సుదారు ప్రజల కోర్కెకు లొంగక తప్పింది కాదు. యువజన సంఘంవారి సహకారంతోనే డబ్బాల నీప్పుతీయుట, కిరసనాయిలు అమ్ముట చేస్తున్నాడు.

రైతు సంఘపు సహాయం

బెజవాడ తాలూకా రాయనపాడు గ్రామంలో, స్థానిక రైతుసంఘం గావించిన కృషి ఫలితంగా ఆ గ్రామమందలి కిరసనాయిలు లైసెన్సుదారు కూలీలకు, రైతులకు సక్రమ పద్ధతిలో కిరసనాయిలు అమ్ముతున్నాడు. రేషనింగుకార్డుల నమలుపరచడానికి రైతు సంఘంయొక్క సహాయం కోరాడు.

ఈ గ్రామంలో మొత్తం 348 కుటుంబా లున్నవి. వీరందరికి యిప్పుడున్న 10 డబ్బాలు సరిపోవు. మరి 4 డబ్బాలు కావాలని గ్రామస్థులు అర్జీలుపెట్టారు.

ప్రజా కోర్కెకు గెలుపు

బెజవాడ తాలూకా దుగ్గిరాలపాడు గ్రామంలో, ఒక చిల్లర వర్తకుని పేర లైసెన్సు వచ్చింది. ఆ గ్రామానికి 2 డబ్బాలకే లైసెన్సు కాబట్టి, లాభసాటి బేరం కాకపోవుటచే తెప్పించడం మానేశాడు. కాని, ఏప్రిల్ 26 వ తేదీని, స్థానిక రైతు సంఘ కార్యదర్శి లైసెన్సుదారువద్దకు వెళ్ళి, కోటా ప్రకారం తెప్పించేలాగు ఒత్తిడి తెచ్చి, సఫలత పొందారు. గ్రామ లెక్కల ప్రకారం ఆ గ్రామానికి మరో 3 డబ్బాలు అవసరం. వాటికై గ్రామస్థులు ఆందోళన చేస్తున్నారు.

ఆహార కమిటీల స్థాపన

23-4-43 వ తేదీని చిత్తూరు జిల్లా పెద్దకురప్పల్లె గ్రామంలో, శ్రీ బొక్కా వెంకటరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగిన సమావేశంలో ఆహార కమిటీ ఎన్నుకోబడింది. దానికి శ్రీ సుబ్బిరెడ్డిగారు అధ్యక్షులు; బల్లి వెంకటరెడ్డిగారు కార్యదర్శి.

24-4-43 వ తేదీని రామసముద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకోబడిన ఆహార కమిటీకి ఆర్. శ్రీనివాసగారు అధ్యక్షులు; కె. [illegible] ఉపాధ్యక్షులు; కామ్రేడ్ శ్రీనివాసరావు కార్యదర్శి; ఆర్. అప్పలస్వామిగారు సహాయ కార్యదర్శి. ఈ కమిటీ తరపున 6 గురు రాయబారవర్గం పుంగనూరు స్థానికాధికారివద్దకు వెళ్లారు. సుమారు 6 వేల జనాభాగల గ్రామానికి కనీసం 300 మూటలైనా సప్లయి చేయవలసిందనీ, రోగాలవల్ల చలువ లెన్నో [illegible] న్నాయి కాబట్టి, మల్లికామక్కొడానికి రైతులకు [illegible] తీయవలసిందనీ, ఆహార కమిటీకి ధాన్యం సప్లయి చేయవలసిందనీ, కోరారు.

గ్రామ మునసబు అక్రమ చర్య

కుందుర్రు గ్రామం (పశ్చిమ గోదావరి)లో కిరసనాయిలు లైసెన్సుదారు 29-4-43 వ తేదీని గ్రామస్థులకు కిరసనాయిలు అమ్ముతూంటే, గ్రామ మునసబు, పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు, అమ్మకంలో జోక్యం కలిగించుకో సాగారు. తమ యిష్టులకు రేయి 2 శేర్లు చొప్పున కొలిపించి, తక్కిన బీదప్రజలకు, వ్యవసాయ కూలీలకు, పోలీసు, తవ్వెడు చొప్పున కొలిపించ సాగారు. ప్రజలకు యివ్వవలసిన రేషన్ టిక్కెట్లను వీరు తిరిగి పుచ్చుకొని, లెక్కల పుస్తకంలో ప్రజలచేత కేవలం సంతకాలు, వేలిముద్రలు మాత్రమే పెట్టించుకొంటూ కిరసనాయిలు ధర, పరిమితి, మొదలయిన వివరాలను మార్చుకుంటూ, అక్రమాలు చేస్తున్నారు. స్థానిక యువజన సంఘంవారు ప్రజలకు యీ అన్యాయాన్ని గూర్చి తెలియపరచి, దాన్ని నివారించడానికి పై అధికారులకు తెలియజేశారు.

ఆహార కమిటీ సాధించిన విజయాలు

బెజవాడ ఆహార కమిటీవారు గత 1½ నెలలుగా గావించుచున్న ఆందోళన ఫలితంగా, 30-4-43 వ తేదీని యీ క్రింది కోర్కెలకు సబ్ కలెక్టరు అంగీకరించారు. కార్డు పద్ధతిని (మిగతా 7 వ పేజీలో)

రైతులోకం

మొన్న కృష్ణాజిల్లా రైతు మహాసభ ముగిసిన తరువాత కొందరు కామ్రేడ్సు తమ ప్రాంతాలకు తిరిగి వస్తున్నారు. ఖర్చులకు కూడా మరి కొందరు [illegible] ఎక్కేరు. పానిస్టు ప్రమాదాన్ని గురించి పత్రికలవారు పాడి వినిపిస్తున్నారు. ఒక కామ్రేడ్కి రాయలసీమ కరువునివారణ నిధి వసూలు చేయాలని బుద్ధి పుట్టింది. సీలువేసిన మూత డబ్బాలు లేవు. ఎలా వసూలు చేయడం అనుకున్నారు. జేబు రుమాల్లో వసూలు చేయడానికి నిశ్చయించుకున్నారు. ఇంతలోనే మరో కామ్రేడ్ వచ్చి ఈ ఉద్దేశాన్ని బలపరచాడు. చెరో వక్కనుంచి పెట్టెలో వసూళ్లు ప్రారంభించారు. దోసపాడు మొదలు పెదనవరకూ ప్రతి స్టేషన్లోను పెట్టెలు మారుతూ వసూలు చేశారు. ఈ విధంగా మొత్తం 80 మంది దగ్గర నుంచి 6-11-3 వసూలు చేశారు.

కరువు నివారణకు ఇదేనా మార్గం?

బంజరు భూములు మొదలైనవాటిని సాగుకుతెచ్చి, ఆహార పదార్థాలను ఎక్కువగా పండించి, ఆహార సమస్య పరిష్కారానికి రైతులు తోడ్పడవలసిందని ప్రభుత్వం కోరింది. కాని స్థానికాధికారులు ఈ విషయంలో రైతుల కృషికి అడ్డుతగులుతున్నారు.

వీరవాసరం గ్రామంలో (ప. గోదావరి) యర్ల సత్తాలు అనే పేదరైతు, పోరంబోకుకు సంబంధించిన కొంత భూమిని ఎంతో కష్టపడి, పెట్టుబడి పెట్టి, గంపెడాశతో పంటకు తీసుకువచ్చాడు. ఊడ్పులయ్యేవరకూ ఎవరూ ఏమీ అనలేదు. ఊడ్పులయిన కొన్నాళ్ళకు ప్రభుత్వోద్యోగులు ఊడ్చకూడదని నోటీసు యిచ్చారు. ఆ బీద రైతేమిచేస్తారు? కష్టపడి పెంచిన పైరును చేతులారా పీకేయగలడా? చివరకు కొద్ది రోజులక్రిందట రివెన్యూ ఇన్స్పెక్టరు, మరి కొందరు ఉద్యోగులూ వచ్చి, ఆ చేనును కోయించివేశారు. మరికొన్ని రోజులాగుతే ఆ చేను పంటకు వస్తుంది; సుమారు 40 బస్తాల ధాన్యం లభిస్తుంది. యర్ల సత్తాలు గోల చెప్పతరంకాదు. ఇప్పు డావంటనంతా మట్టిపాలుచేసిన ఇలాంటి అధికారుల నేమనాలి? వీరివల్ల ఆహారపదార్థాల కరువు మరింత విషమిస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలి.

భీమవరం తాలూకాలో

భీమవరం తాలూకా నేలపోగుల, పోలవరం, రాయికుదురు, గ్రామాల ఆకుమళ్ళకు, మంచినీటి చెరువులకు నీరు వదలలేదు. కాలువలు కట్టివేశారు. దీనివల్ల దమ్ముచేసిన ఆకుమళ్లు ఎండిపోయాయి. స్థానికోద్యోగులు నీటిని సకాలంలో సప్లయిచేయడం లేదు. విత్తనాలు సకాలంలో జల్లకపోతే మొదటి పంటకు చాల నష్టంవస్తుంది అంటే, ఆహారపదార్థాల కరువు మరింత తీవ్రమవడం అన్నమాట. కాబట్టి చేలకు తగిన నీటి సౌకర్యాలను వెంటనేచేయించాలి.

పేరుకి రెండో పంట, నిజానికి ....

ఈ సంవత్సరం పైరా ప్రాజెక్టు (నైజాం) కింద మాగాణి మొదటిపంట చాలవరకు పండింది. చెరువులో సుమారు అయిదడుగుల నీరు మిగిలింది. రెండోపంట నూరు యకరాలు పండించాలన్నారు; పైనుండి వుత్తరువు లొచ్చాయన్నారు. ఈ కృషి కొంతవరకు సాగినతరువాత, నీటిసప్లయి విషయంలో చిక్కులు ప్రారంభమయాయి. ఏదోరకంగా కష్టపడి మెరకపుతెచ్చి, పొలంలో వేశారు కొందరు. సకాలానికి దమ్ముచేసి నాటుపెట్టారు. అంతావెళ్ళి ఓవర్సీరుతో నీటి సప్లయిగురించి మొత్తుకుంటే, తూము అంగుళమో, అరంగుళమో ఎత్తారు. ఆ వచ్చే నీటితో వంతులు ప్రకారం చేలు తడుపుకోవాలని సలహా. ఆ విధంగా చేయాలన్నా, ఏడు చేలన్నిటికి సరిగా పారేదికాదు. దీనివల్ల కొంతపొలం ఈనే స్థితికివస్తే మరికొంత గింజ పాలు పోసుకొనే దశలో వుంది. ఈ విధంగా ఉండడం రైతుకెంతమాత్రం శ్రేయస్కరంకాదు. మరి రెండో పంట వేయించమని అధికారులు చెప్పడం ప్రభుత్వ మెహర్బాని కోసమా? ఇన్నాళ్ళూ పడిన కష్టం, ఖర్చుపెట్టిన సొమ్ము (యకరా 1కి 70 రూపాయిలు) బూడిదలో పోసిన పన్నీరు కావలసిందేనా? ప్రభుత్వం వెంటనే ఈ విషయం ఆలోచించాలి.

ఆత్మకూరు తాలూకా రైతు సభ

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా రైతు మహాసభ 30-4-43 న బి. శంకరయ్యగారి అధ్యక్షతను జరిగింది. వివిధగ్రామాలనుండి చాలమంది రైతులు, 20 మంది ప్రతినిధులూ, వచ్చారు. కొత్తసంవత్సరం కార్యనిర్వాహకవర్గానికి శ్రీ కొమ్మి ఆదెయ్యనాయుడు గారు అధ్యక్షులుగను, యం. శంకరయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

సత్యమూర్తి, ఆజాద్ సతి మరణమునకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం, జాతీయ ఐక్యతను గురించి, రైతు సంఘాలను బలపరచడం గురించి, జమీన్ రైతు పత్రికయొక్క విచ్ఛిన్న చర్యలను అరికట్టడం, మొదలయిన విషయాలపై తీర్మానాలు జరిగాయి.

కరువు నివారణ సంఘం

అనంతపూర్ జిల్లా, ఉరవకొండ సబ్ తాలూకాకు కరువు నివారణ సంఘం ఏర్పాటు చేయడానికి మొన్న మొదటి తేదీని ఒక సభ జరిగింది. శ్రీ డాక్టరు రాజగోపాల్గారు అధ్యక్షులుగాను, వై. లక్ష్మినారాయణ గారు ప్రధాన కార్యదర్శిగాను, నలుగురు ఉపాధ్యక్షులుగను, ఇద్దరు సహాయ కార్యదర్శులుగను ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

రోడ్లకు లక్షలకొలది డబ్బు ఖర్చుపెట్టడంకన్నా, తుంగభద్ర ప్రాజక్టుకోసం కృషిచేస్తే రాయలసీమకు కరువుబాధతప్పుతుందని ఒక తీర్మానంచేశారు. కరువు నివారణకు విరాళాలు వసూలు చేయాలనీ, ఈ సంఘాన్ని ప్రభుత్వంగుర్తించాలనీ తీర్మానాలు చేశారు.

శాశ్వతంగా బ్రతికే గోధుమపైరు

ఈవినింగ్ స్టాండర్డు పత్రిక మాస్కో విలేఖరి ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు.

"ఈ మధ్యనే కామ్రేడ్ నికోలా టిట్సిన్ అనే సుప్రసిద్ధ సోవియట్ వ్యవసాయశాస్త్ర పరిశోధకునికి లక్ష రుబుల్సు స్టాలిన్ బహుమతిగా యిచ్చారు.

"కామ్రేడ్ టిట్సిన్ గత 15 సంవత్సరాలుగా శాశ్వతంగా బ్రతికే గోధుమ పైరును కనిపెట్టి పెంచుటకు ప్రయత్నాలు చేస్తూ వచ్చారు.

"ఈయన మొదటినుండి ఒక విధమైన గరిక గడ్డితో గోధుమను అంటుకట్టుటకు ప్రయత్నించాడు. అందుకై 30000 సంకర జాతులను సృష్టించాడు కూడా. కాని సఫలీకృతుడు కాలేదు.

"వీరుడు ఈయన ఉత్తర కకేసియాలో సంచారం చేస్తున్నప్పుడు, కోసినా తిరిగి పెరుగుతూ ఫలించే ఒక కొత్త రకం గరికెగడ్డిని చూచాడు. వెంటనే ఈ గడ్డిని తీసుకొని, మధ్య ఆసియాలో అతిశీతల ప్రదేశంలోను, ఎడారి ప్రదేశంలోనూ కూడా పండే గోధుమ - గరికగడ్డి అంటుజాతిని సృష్టిస్తానికి పరిశోధనలు ప్రారంభించాడు.

"ఎట్లయితేనేం, వీరుడు ఈ కొత్త జాతిని సృష్టించాడు. కాజక్‌స్తాన్‌లో పరిశోధనకుగాను 2000 ఎకరాలలో ఈ పైరును వేయగా, విపరీతపు పంట పండింది. అంతేకాదు; అంతకన్న ముఖ్యమైన లాభం ఇంకొకటి చేకూరింది. తిరిగి నాటనవసరం లేకుండా, ఈ పాత పైరే వచ్చే సంవత్సరం, ఆ పై సంవత్సరం కూడా ఫలిస్తుంది.

"ఈ సంవత్సరం ఈ పైరును ఇంకా ఎక్కువ భూమిలోవేస్తే గల్గే లాభం వర్ణించ ఎవరితరము?

"ఇదే సమయంలో కామ్రేడ్ టిట్సిన్ 'రై' అనే పైరును ఈ గరిక గడ్డితో అంటుకట్టాడు. అదీ పై జాతి గోధుమలవలెనే తిరిగి ఫలిస్తుంది; చాల కాలం బ్రతుకుతుంది."

ఇవీ - అవీ

బెజవాడతాలూకా, ప్రొద్దుటూరు యువజనసంఘం వారు, యువజనసంఘ నిధికై విరాళంగా వచ్చిన సిగరెట్ కేసు, టాన్స్ పుస్తకం, గుండీ, పెన్ను, మనీ పర్సు, మొదలయిన వస్తువుల్ని పాట పెట్టారు. కార్యవర్గ సభ్యులు [illegible] ప్రదర్శించి అవస్తువుల్ని [illegible] పాడారు.

దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ మహాసభ

దివితాలూకా కమ్యూనిస్టు కమిటీ మహాసభ ఏప్రిల్ 18, 19, 20 తారీఖుల్లో, చల్లపల్లిలో జరిగింది. కామ్రేడ్ కె. రామగోపాలరావు అధ్యక్షత వహించారు.

ఈ తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ ప్రజాపార్టీగా వృద్ధిపొందుటానికి గల అవకాశాలను [illegible] మహాసభ [illegible] ప్రకటించారు.

[illegible] సభ్యులు	9382
[illegible] సంఘంలో	12,004
యువజనసంఘంలో	3491
బాలసంఘంలో	2150
ప్రజారక్షకదళంలో	2731
పార్టీ సభ్యత్వం	470

కామ్రేడ్ [illegible] సీతారామయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

కంచర్లపాలెం కమ్యూనిస్టుల కృషి

[illegible] పొలంలో [illegible] తినడానికి తిండిలేక అల్లల్లాడుతుంటే, స్థానిక కమ్యూనిస్టులు రైతుల దగ్గర 70 రూపాయలు వసూలుచేసి [illegible] పెట్టారు. ఎ. దల్లియు డి ద్వారా [illegible] ఇప్పించారు.

[illegible] లేక [illegible] అవస్థపడుతూ, [illegible] ఏర్పాటుచేసి, అందరికీ అందుబాటుగు [illegible] ఏర్పాటుచేశారు.

పొన్నెకల్లులో కలరా వ్యాపించింది. వెంటనే స్థానిక కమ్యూనిస్టులు ఆరోగ్య పద్ధతుల్ని గురించి ప్రచారం చేశారు. ఆరోగ్యశాఖద్వారా కలరా నివారణకు పూర్తి బందోబస్తు చేశారు. కలరా ఇంజక్షన్లంటే భయపడుతున్న ప్రజలకు నచ్చచెప్పి కలరానివారణకై తీవ్రకృషి చేశారు.

రాయలసీమ కరువునిధికి బాలసంఘాల కృషి

నర్సాయపాలెంలో బాలసంఘం సభ్యులు పాటలు, బుర్రకథలు, ఉపన్యాసాలు, ఆటలు, డ్రిల్లు, వగైరా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. బీడీలు, సిగరెట్లు, కాఫీకుడ్రవాళ్ళు మానేస్తున్నారు. ప్రతి రోజూ బడికి హాజరవటం, పరిశుభ్రంగా ఉండటం వాళ్ళ కలవాటైపోయింది.

రాయలసీమ కరువుకు వాళ్ళంతా కలిసి ధాన్యమూ, బట్టలూ, అముదమూ, వగైరా వసూలుచేస్తున్నారు. "కరువునివారణవారం" అని యీ నెల 3 నుంచి 9 వరకు జరుపుతున్నారు. యీ వారంరోజులూ చిరుతిండి మాని కరువునిధికి యిస్తున్నారు.

బెజవాడ తాలూకాలో రాయనపాడు, వెలగలేరు, గ్రామాల్లో బాలసంఘాలు స్థాపించబడ్డాయి. రాయనపాడు బాలసంఘానికి వల్లె కోటీశ్వరరావు అధ్యక్షుడుగానూ, వేముల తిరుపతయ్య కార్యదర్శిగనూ, మరటి వెంకట్రాముడు సహాయకార్యదర్శిగనూ ఎన్నుకున్నారు.

గూడూరు మైకా కార్మికుల సాధారణ సభ్యుల సభ

గూడూరు డివిజను మైకాపనివారల జనరల్ బాడీ మీటింగు 11-4-43 న జరిగింది. యూనియన్ని బలపరచి, నిర్మాణ కార్యక్రమం చక్కగా సాగించడానికి మైకాఏరియాను అయిదుజోన్లుగా విభజించి, ఒక్కొక్క జోనుకు ఒక ఆర్గనైజరుని నియమించారు. కయ్యూరు కామ్రేడ్సుకి శ్రద్ధాంజలు లర్పిస్తూ వారి అడుగుజాడల ననుసరించడానికి శపథంచేశారు. చౌకడిపోలు అత్యవసరమయిన ప్రదేశాలను తెలిపి, వాటిలో డిపోలు వెంటనే స్థాపించాలని ప్రభుత్వాన్ని, గనియజమానులను, కోరారు. ఈడిపోలలో స్టాండర్డు గుడ్డకూడా అమ్మాలని కోరారు.

ధరలు విపరీతంగా పెరిగిన ఈరోజుల్లో పనివారల కూలీ కనీసం నూటికి యాభై చొప్పునైనా పెంచాలని, ఇకమీదట ధరలు హెచ్చుతున్నకొలదీ కూలీ హెచ్చించాలని కోరారు. పనివారలకు మరుగుదొడ్డి సౌకర్యాలేర్పాటుచేయాలన్నారు.

రేషనింగు పద్ధతి ననుసరించి ప్రతి మైకా కూలీకి కిరసనాయిలు సప్లయి చేయాలని ప్రభుత్వాన్నికోరారు. ఉత్పత్తి సరిగా జరగడంకోసం ప్రభుత్వ ప్రతినిధులు, యజమానులు, కార్మిక ప్రతినిధులు గల మైనింగ్ బోర్డును స్థాపించి, దాని అజమాయిషీక్రింద ఉత్పత్తి సాగించాలని తీర్మానించారు. ఇంకా కొన్ని తీర్మానాలు చేసిన తరువాత, కె. వెంకటకృష్ణయ్యగారు అధ్యక్షులుగను, వి. జానకిరామయ్యగారు కార్యదర్శిగను గల కొత్తకార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు.

గనిలో ప్రమాదాలు

రాపూరుతాలూకాలో శంకర్ మైన్‌లో ఏప్రిల్ 17 వ తేదీని ఒక ప్రమాదం జరిగింది. గనిలో కొందరు రంధ్రాలు వేస్తుండగా పాతకోటా ప్రేలి బూదనపాటి పెంచలు అనువాని కంటికి బలమైనగాయం తగిలింది మరో కార్మికునికి చేతివ్రేళ్లు తెగిపోయాయి. ఆ కార్మికులకు యజమానులు కాంపెన్‌సేషన్ ఇవ్వాలని గూడూరు డివిజన్ మైకా వర్కర్ల యూనియన్‌వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్కూళ్లను మూసేయవద్దు

కృష్ణాజిల్లాలో వందలకొలది ప్రజల విజ్ఞప్తి

అసలే విద్యాసౌకర్యాలులేక విద్యావిహీనంగా వున్న దేశంలో, స్కూళ్ళను మూసేయటం చాల [illegible] యంగా వుంది. కృష్ణాజిల్లాలో అన్ని [illegible] లోనూ, 4,5 తరగతులు ఎత్తివేస్తున్నారు. [illegible] మిడిల్‌స్కూళ్ళను మూసేస్తున్నారు.

ఇందువల్ల కలుగుతున్న నష్టాన్ని తెలియజేసి ప్రజాందోళన ప్రారంభించడానికి కృష్ణాజిల్లా విద్యార్థి సంఘంవారు తీవ్రకృషి కావసాగిస్తున్నారు. [illegible] శ్వరపుర లోనూ, తోట్లవల్లూరులోనూ, మిడిల్‌స్కూళ్ళు ఎత్తివేయ కూడదని, ఇందువల్ల ప్రజలకు అనేక నష్టాలున్నాయనీ, ప్రజలంతా ఐక్యతతో ఆందోళన సాగించాలనీ, కపిలేశ్వరపురం, మేడూరు, అగిరిపల్లి, వీర[illegible], గడ్డిపాడు, గ్రామాల్లో 800 మంది ప్రజల్లో ప్రచార చేశారు.

తోట్లవల్లూరు, గరికపర్రు, కనకపల్లి, [illegible] పాలెం, మొదలైన గ్రామాలలో 4 వందలమందిలో ప్రచారంచేసి, 500 సంతకాలతో స్కూళ్లు మూసేయవద్దని పిటీషన్లు పెట్టారు. గుడూరు, కొండపల్లి మిడిల్ స్కూళ్ళ విషయ లోకూడా ఆందోళన జరుగుతోంది.

హిందూ లా సవరణపై తీవ్రాందోళన చేయండి

"కేంద్రశాసన సభలో హిందూ లా సవరణగూర్చి ఆలోచించటానికి నియమించబడ్డ సెలెక్టుకమిటీ యీ నెల 30 వ తారీఖున ఢిల్లీలో సమావేశం కాబోతుంది. కాలయాపన చేస్తూన్న ప్రభుత్వ చర్యను ఖండిస్తూ, బి. యన్. రావు కమిటీ రిపోర్టును కృష్ణాజిల్లా మహిళా సంఘం సూచించిన సవరణలతో అంగీకరించాలనీ, బిల్లును ప్రవేశపెట్టాలనీ, ఆందోళనచేయాలి. మహజర్లపై గ్రామగ్రామాన స్త్రీలచే వందలకొలది సంతకాలు చేయించండి. మే 25 వ తారీఖులోగా మహజర్లను జిల్లామహిళా సంఘ కార్యాలయానికి అందజేయండి," అని కృష్ణాజిల్లా మహిళాసంఘకార్యదర్శిని వెల్లంకి అన్నపూర్ణమ్మగారు తెలియజేస్తున్నారు.

పెళ్లి కట్నాలు

★

[illegible] శ్రీస్వరాజ్యలక్ష్మి, కేశవ [illegible] గార్లకు ఏప్రిల్ 26 వ తారీఖున వివాహంజరిగింది. వివాహసందర్భంలో శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కమ్యూనిస్టు పార్టీకి [illegible] రు. రాయలసీమ కరువు నిధికి [illegible] రూపాయలు, దేశోద్ధారక పఠనమందిరానికి పదిరూపాయలూ, రైతు సంఘానికి 15 రూపాయలూ, [illegible] సంఘానికి 9 రూపాయలూ, విరాళం ఇచ్చారు. శ్రీ [illegible] గారు పార్టీకి 25 రూపాయలూ, కరువు నిధికి 25 రూపాయలు విరాళం ఇచ్చారు. పెళ్ళిపెద్దల్లో రాయలసీమ కరువు నివారణకు రు. 335 లు వసూలయింది.

[illegible] సుబ్బారెడ్డిగారు తన కుమార్తె వివాహ సందర్భంలో పార్టీకి 116 రూపాయలు ఇచ్చారు [illegible] సంఘానికి 35 రూపాయలు, కరువు నిధికి 30 రూపాయలూ, శ్రీ వేమన గ్రంథాలయానికి నూటపదహార్లు, పఠనమందిరానికి పదిరూపాయలూ, యువజనసంఘానికి 5 రూపాయలూ, బాలసంఘానికి [illegible] రూపాయలూ విరాళమిచ్చారు.

అన్నవరంలో శ్రీ హైమవతి, వరప్రసాదరావుల వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి 20 రూపాయల విరాళం ఇచ్చారు. పెళ్ళి పెద్దలనుంచి రాయలసీమ కరువునివారణ నిధికి 8 రూపాయలు వసూలైంది.

మంత్రివాడలో కామ్రేడ్సు పర్వతనేని తిరుమలరావు సీతారామమ్మల వివాహసమయంలో పార్టీకి రు 25 లు, కరువునివారణ నిధికి రు 25 లు విరాళాలిచ్చారు. పెళ్ళిపెద్దల్లో కరువునివారణ నిధికి రు 6-4-0 వసూలైంది.

గుంటూరుజిల్లా వప్పులకొత్తపల్లిలో కామ్రేడ్ [illegible] కృష్ణమూర్తి తన వివాహసందర్భంలో పార్టీకి [illegible] రూపాయల విరాళం ఇచ్చారు. కరువునిధికి రు. [illegible] వసూలైంది.

[illegible] లో వర్రా లక్ష్మయ్యగారు తన వివాహ సందర్భంలో రాయలసీమ కరువునిధికి 2 రూపాయల విరాళ మిచ్చారు.

ప. గోదావరిజిల్లా ఏలూరులో కామ్రేడ్ కాశీరావు తన వివాహసమయంలో పార్టీకి 5 రూపాయలూ, ప్రజాశక్తికి రెండు రూపాయలూ, కరువునిధికి 5 రూపాయలూ విరాళ మిచ్చారు.

పోతునూరులో కామ్రేడ్సు ఒక వివాహసందర్భంలో 9 రూపాయలు కరువునిధికి వసూలుచేశారు.

దండగర్రలో మద్ది రాములుగారు తన వివాహ సందర్భంలో పార్టీకి 5 రూపాయల విరాళం ఇచ్చారు.

చిత్తూరుజిల్లాలో కామ్రేడ్ అప్పలరాజు వివాహ సమయంలో కరువునిధికి రెండు రూపాయల విరాళం ఇచ్చాడు. వధువు జయలక్ష్మి ఒకరూపాయి ఇచ్చింది. పెళ్ళిపెద్దల్లో 4-9-0 కరువునిధికి వసూలైంది

★

(3 వ పేజీ తరువాయి) ప్రవేశపెట్టుట; చౌక డిపోల కమిటీవారు ప్రతి నెల తమ జమాఖర్చులను ఆహార కమిటీకి పంపుట; అన్ని డిపోలవద్ద మంచినీటి సౌకర్యం కలిగించుట; కొలతలలో మోసాలు తనిఖీ చేయించుట; చౌకడిపో కమిటీవారి ప్రతి సమావేశానికి ఆహార కమిటీ సభ్యులు హాజరగుటకుగాను, నోటీసుద్వారా తెలియపరచుట; విద్యాధర పురంలో మరొక డిపో (మొత్తం ఏడు) తెరచుట.

లబ్బీపేట డిపోకు ప్రతిరోజూ 1500 మంది స్త్రీ పురుషులు వస్తున్నారు. వీరంతా ముండుటెండలో నిలబడడంవల్ల పడే అవస్థలుచూచి, ఆహార కమిటీ వారు ప్రజలవద్ద చందాలు వసూలుచేసి ఒక వీధి పొడుగునా చక్కని పందిరి వేయించి, మంచినీటి వసతిని కట్టించారు.

లీగ్ - కాంగ్రెసు ఐక్యత

నర్సారావుపేట (గుంటూరు జిల్లా) లో ప్రజల కనువైన సమయాలలో దుకాణాలు తెరువబడ్డంలేదు. జనసమ్మర్దంవల్ల చాలామందికి గింజ అందటంలేదు. పనివారు తమ పనులు మానుకొని, అంగళ్ళవద్ద కాలహరణం చేయవలసి వస్తోంది. చౌకడిపోలను నడిపే షావుకార్లు చీట్ల పద్ధతిని ప్రవేశపెట్టి, తమ అనుకూలురకు మాత్రమే చీట్లు యిస్తున్నారు. ఈ పరిస్థితిని పోగొట్టాలనీ, జొన్నలు రూపాయకు 4 మానికెల చొప్పున ప్రజలందరికీ లభ్యమయేలాగు చేయవలసిందనీ, డిపోలవద్ద వాలంటీర్ల కృషికి పోలీసులు అడ్డురాకుండా చేయాలనీ, కోరుతూ శ్రీ రాజ్యలక్ష్మమ్మ, కరణం హనుమాయమ్మ, శ్రీ గిరిరాజు సరస్వతమ్మగారలు యింటింటికీ తిరిగి 868 గురు స్త్రీల సంతకాలతో మహజరు తయారుచేసి, స్థానికాధికారులకు పంపించారు. 4-5-43 వ తేదీని 500 మంది పేదప్రజలు తమస్థితినిగురించి ఎడ్వొకేటు శ్రీ చావలి అవధానిగారిద్వారా తహసీల్దారుకు తెలియజేశారు.

ముస్లింలీగ్ సభ్యులు, కాంగ్రెసు సభ్యులు, యీ ప్రదర్శనంలో చేయి - చేయి కలిపి, ఉత్సాహంతో పాల్గొన్నారు. తహసీల్దారు ప్రజలకు జవాబిస్తూ, గింజలు - కిరసనాయిలు, బీదలకు న్యాయంగా అమ్మబడేటట్లు చీట్లు పద్ధతిని త్వరలో ప్రవేశపెడతాననీ, పోలీసుల ఆటంకాలను తొలగించుతాననీ, వాలంటీరు దళాన్ని గుర్తించి వారి సహకారం తీసుకుంటాననీ, వాగ్దానం యిచ్చాడు. అక్కడ సమావేశమైన 500 మంది ప్రజలకు ఒక్కొక్కనికి 0-4-0 జొన్నలు చొప్పున యిప్పించి, పంపించాడు.

ప్రజలు మత విభేదాలను పాటించకుండా, ఐక్యతతో గావించిన కృషికి ఫలితం యిది.

వివిధ ప్రాంతాల్లో మహిళా ప్రచారం

★

తూర్పుగోదావరిజిల్లా మండపేటఫిర్కాలో, కామ్రేడ్సు వి. జగదాంబ, యం. సీతాదేవిగార్లు ఏప్రిల్ 21 వ తేదీనుంచి 28 వ తేదీవరకూ ప్రచారం చేశారు. మండపేట, ఏడిద, దుళ్ళ, రామవరం,గ్రామాల్లో స్త్రీలసభలు ఏర్పాటు చేశారు సమావేశాలకు మొత్తం 8 వందల మంది స్త్రీలు హాజరయ్యారు. హిందూ లా సవరణ బిల్లును బలపరుస్తూ, కొత్తసూచనలను తెలియపర్చే మహజర్లపై చాలమంది స్త్రీలు సంతకాలు చేశారు. మహిళాసంఘంలో సభ్యులు విరివిగా చేరుతున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా కవిటం గ్రామ మహిళా సంఘం యీనెల మూడోతారీఖున వరకాల రత్నమ్మగారి అధ్యక్షతను; జిన్నూరు మహిళాసంఘం విటాకుల వెంకాయమ్మగారి అధ్యక్షతనూ, సమావేశమై అసంఖ్యాకమైన ప్రజాపీకాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వం చౌకడిపోలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఉరికి గురియైన కయ్యూరు కామ్రేడ్సుపట్ల సంతాపాన్ని ప్రకటించారు.

గుంటూరుజిల్లా దొండపాడులో ఏప్రిల్ 27 వతేదీని స్త్రీల సభ జరిగింది.

దుర్గా హనుమాయమ్మగారు మహిళాసంఘ ఆవశ్యకతను గురించి మాట్లాడారు. 20 మంది మహిళా సంఘంలో సభ్యులుగా చేరారు.

నర్సాయపాలెంలో ఏప్రిల్ 22 వ తేదీని స్త్రీల సభ జరిగింది. కామ్రేడ్సు కొల్లా వరమ్మ, ప్రత్తిపాటిగార్లు మహిళాసంఘాల అవశ్యకతను గురించి మాట్లాడారు. 40 మంది సభ్యులుగా చేరారు.

ఆకలి, ఆత్మహత్య, అవినీతి

రాయలసీమలో నేటి పరిస్థితి

— కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

నీ వెన్న డైనా తిండికోసం దేవురించావా? ఆకలి తాళ లేక: నలుగురుబిడ్డలతో 'కూలివని చూపిం చండి' అని కాళ్ళపడగా, అకర్కశహృదయుడు 'ఛీ, పో' అని అన్నగా, భగ్నహృదయంతో తిరిగిపోయావా? వస్తువు వదివడి, చివరకి ఆ అన్నం దొరుకుతే తిని, [illegible] ఎన్న డయినా చూచావా? ఒక్కసారిగా 50 మంది పిల్లలు అన్నంలేక, తల్లులదగ్గరకైనా వెళ్ళలేక, ఏడుస్తూ వెళ్ళి పోవటం ఎన్నడైనా విన్నావా?

నేడు రాయలసీమలో ఈ భయానక దృశ్యాలన్నీ [illegible].

రాయలసీమలో—మనతెలుగు దేశంలో, కలియుగపు [illegible] చివరివాడని కీర్తిపొందిన శ్రీకృష్ణదే వరాయల [illegible], నేడు కరువు దేవత గజ్జెలు కట్టుకొని నాట్యం చేస్తోంది. కుంభకర్ణ నిద్రపోయేటి [illegible] గుర్తించి, బిచ్చగాడికి ఎంగిలిమెతు కులు విదిలించినట్లుగా, అక్కడక్కడా కరువు పనులు పెట్టింది. అదే మహాభాగ్యమని, కూటికి మొగంవాచిన వేలాది జనం ఆ కరువు పనులలో చేరుతున్నారు. కరు వుకు పేరుపెట్టింది బళ్ళారిజిల్లా. అసలు కరువుదేవత పుట్టి పెరిగిందే అక్కడ. ఆజిల్లాలో హోతూరు క్యాంపులో సుమారు 8000; గంగవరం క్యాంపులో 18000; [illegible] క్యాంపులో 6000; అన్నిక్యాంపు లలోనూ [illegible] ఈఅన్నాతురులైన అభాగ్యులు [illegible]. వీరి గతి ఎలా వుందో చూదాం.

క్యాంపులలో అగచాట్లు

గంగవరం క్యాంపులో ఒకముస్లిం పనిచేస్తూవుంటే [illegible] వచ్చే రోజుకూలి 0-2-6 డబ్బులు. 55 తులాల ధాన్యం. ఈగొప్ప ఆదాయంతో తమ [illegible] పొట్టపోసుకోలేక, తుంగభద్రా [illegible] పెట్టుకోమని - వేడారు. [illegible] కలిసి లాక్కొచ్చారు.

[illegible] క్యాంపు కూడా బళ్ళారి జిల్లాలోదే. 7-4-43 రాత్రి పెద్దగాలివాన వచ్చి, పందిళ్ళన్నీ ఎగిరి పోయాయి. దగ్గరనున్న [illegible] కూలీలుపోతుం [illegible] వచ్చింది. దాన్ని దాటుతుం [illegible] కొట్టుకుపోయారు. అతి కష్టం మీద [illegible]. కాని, 12 సంవత్స [illegible] మళ్ళీ కరువు క్యాంపుల [illegible] అవసరం లేకుండా, ఈలోకాన్ని విడిచింది. ఈగాలివానకే ఆక్యాంపులోని భోజనశాల (చాలా పెద్ద [illegible]) అంతరిక్షానికి ఎగిరిపోయింది. మరువాడు పిల్లలకు ఏకాదశి!

కర్నూలుజిల్లా [illegible] అగ్రహారం క్యాంపులో సుమారు 8000 మంది పని చేస్తున్నారు. రోడ్డుపని. [illegible] మైళ్ళు నడిచి రోజూ కూలీలు రావాలి. [illegible] మురికిగుంటలో నీళ్ళే అమృత [illegible] అవుతున్నాయి. పాకలులేవు. పందిళ్ళు [illegible] కాలం. కట్టుకొనేగుడ్డలు కాళ్ళ [illegible] వేసుకొని పనిచేస్తున్నారు. ఆ స్వామిభక్తి [illegible] అగాయా వీరి "కరువునివా రణపు" పనులు! 31-3-43 వ దిబ్బ తవ్వుతుండగా మీదపడి ముగ్గురు చనిపోయారు. మట్టిక్రింద [illegible] గంటలకు గాని ఏపుణ్యాత్ముడూ వారిని పైకి [illegible]. యజమాని సేవలోనే ప్రాణాలు విడిచారు గదా, మరణపరిహారం (అంటే దినవారాలకయ్యే ఖర్చు) యివ్వాలని అడిగిపోయిన వారి కొడుకులకి [illegible] అపీసరు అగ్రహించెంది. "జాగ్రత్త, పనిలో నుంచి వెళ్ళగొట్టుతాన"ని బెదరించారు. కూలీనష్టపరి హారం చట్టాలు ఎన్నివుంటే మాత్రం ఏం ప్రయోజనం [illegible]?

మామూలుగా అన్ని క్యాంపులలోనూ 12-1 గం [illegible] ఒక చిన్న [illegible] ముద్ద పిల్లలకు పడేస్తారు. (పిల్లలంటే 12 సంగల లోపు వాళ్ళు అందరూ చేరు [illegible]) పెద్దవాళ్ళం మనమే కాస్త పొద్దెక్కితే గిల గిల [illegible] పసిపిల్లలా పడియూమువరకూ, ఒక్క ముద్దకై ఆగగల్గేది! కొందరు ఆకలికాగలేక, దగ్గర నున్న మురికినీళ్ళు తాగి, స్పృహతప్పి పడిపోతూ వుంటారు. బి అగ్రహారం క్యాంపువద్ద యిలా మొత్తం 4 గురు పిల్లలు చనిపోయారు.

కదివెళ్ళ క్యాంపుకూడా కర్నూలు జిల్లాలోదే. ఒక స్త్రీ 4 గురు బిడ్డల్ని వెంట వేసుకొని, ఒకరోజున పనుల ఏజంటువద్దకు వచ్చింది. తనభర్త సంపాదించే 0-4-0 డబ్బులతో తమ 6 గురి ప్రాణాలు గడవ వన్నది. 'నాకూ పని చూపించండి, చేస్తాను'అంది భర్త కూడా వచ్చి బ్రతిమాలాడు. ఆ ఇల్లాలు పాపం 4 గురు బిడ్డలతోనూ, ఆ పనుల ఏజంటు కాళ్ళ మీద పడింది. కాని, "కఠినచిత్తుని మనసు కరి గింపగారాదు" అని వేమన ఎప్పుడో చెప్పాడు గదా! (వేమన రాయలసీమవాడు. బహుశా అతని కాలంలో కూడా కరువుపనులను చూసే చెప్పా డేమో ఆపద్యం!) ఆయిల్లాలు మాత్రం కూలిపనికి నోచుకోలేదు. 22-4-43 న 60 మంది పిల్లలకు ముద్ద మిగలనేలేదు. పాపం వాళ్ళు చంటిపిల్లల్ని చంకలో ఎత్తుకొని, పడిగాపులు కాచుకొని, ముద్ద దొరకక, పనులుచేస్తున్న తల్లుల దగ్గరకైనా పోవ టకు వీలులేక, తిరిగి వెళ్ళిపోయారు.

కరువు ఫలితాలు

ఒకనాడు పేయిన్, మ్యాపిన్, అబ్దుల్ రజాక్, మున్నగు విదేశీయప్రజలచే "పాలుపొంగెడి భాగ్య సీమ" అని స్తుతింపబడ్డ రాయలసీమ గతి ఈనాడిట్లు న్నది. మార్చిలో జరిగిన రాష్ట్ర రైతు [illegible] సభలో కామ్రేడ్స్ సదాశివన్, నరసింహారెడ్డి, తమ ప్రాంతాల కరువునుగూర్చి చెప్పినప్పుడే ఈ కరువును గూర్చి కొద్దిగా తెలియవచ్చింది. వారు కరువునివారణ కేంద్రా లవద్ద కూలీల కష్టనివారణకై పనిచేయుటకు వర్కర్లను పంపమని అడుగగానే అంగీకరించింది, రాష్ట్ర రైతు సంఘం. కాని నేడువచ్చిన రిపోర్టులు చూస్తే, క్యాంపు లలో కూలీకష్టాల నివారణయేకాదు, రాయలసీమ ప్రజానీకానికంతా సాయపడవలెనను కర్తవ్యం స్పష్ట పడుతూంది.

ఈ కరువు ఫలితాలేమిటి? తిండిలేక చావటం, ఆత్మహత్యలు చేసుకోవటమేనా? కాదు. ప్రజల మనో ధైర్యమే అడుగంటిపోతుంది. వారిలో అవినీతి ప్రబలుతోంది. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం పంపిన వలంటీర్లను చూసి ప్రజలు భయపడిపోతున్నారు "సైన్యంలోకి లాక్కుపోటానికి వచ్చారా బాబూ" అనుకుంటూ వీరి వద్దకు రావటానికే జంకుతున్నారు. మాతృదేశాన్ని రక్షించుకోవడానికై తయారు కావల సిన ఈ ప్రజలు, సైన్యంఅంటే ఇంత బెదరటం ఎం దుకు? కారణం స్పష్టమే. ఈ ప్రభుత్వం కరువు నివారణకై పూర్తిగా సాయపడి, ప్రజల మన్ననలను పొందలేకపోతూంది. కైరుప్పం, గంగవరం, మున్నగు క్యాంపుల దార్లిఅఫీసర్లలోటి మంచివారు కొంతమంది వుండవచ్చు; ఉద్యోగులు తమకు చేతనైనంత సాయ పడవచ్చు. కాని ప్రభుత్వం పెద్ద ఎత్తున పూనుకొనక పోతే, ఎంతమంది అఫీసర్లు ఏమిచేయగలరు? కూలి డబ్బులు గిట్టితే మాత్రం గింజలసప్లయి ప్రభుత్వం చేయకపోతే, ఎంతని బ్రతుకగలరు ఈ ప్రజలు!

రైతు వర్కర్ల కృషి

ఇంతవరకూ 28 గురు వలంటీర్లను, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరఫున, రాయలసీమకు పంపాము. వారు ఎన్నో శ్రమలకోర్చి, తిండితిప్పలు లేకపోయినా, అఫీ సర్లు ఎన్ని ఆటంకాలు కల్పించినా, కరువు పనుల కూలీల కష్ట నివారణకై ప్రయత్నాలు చేస్తున్నారు వీరు అడవిమంది కట్టెలు తెచ్చుకొని, ఊరి బావినుండి నీళ్ళు తెచ్చుకొని, ఎవరిష్టమో [illegible] ఉడక బెట్టుకొని తింటూ, పగలనక, రాత్రనక పనిచేస్తూ వుంటే, వీరి వెంట ఎప్పుడూ పోలీసు నిఘా: 600 మంది కూలీలను సబ్‌డివిజనల్ అఫీసరువద్దకు రాయ బారం తీసుకువెళ్ళినందుకు (మిగతా 5 వ పేజీలో)

"మే డే" ఉత్సవాలు

మే 1 వ తేదీ అంతర్జాతీయ కార్మిక వర్గాని కొక పర్వదినం: ప్రపంచ పీడిత ప్రజం కొక ఆశా రేఖ. ప్రతి సంవత్సరం కార్మికులు తాము సాధించిన విజయాలేవో పర్యాలోకించుకుని, వచ్చే సంవత్సరం నిర్వహించవలసిన విధులేవో, ఆరోజున తెలుసు కుంటారు.

ఈనాడు ప్రపంచాధిపత్యంకొరకు పెనుగులాడే ఫాసి జాన్ని నాశనంచేసే నిమిత్తం ప్రపంచ ప్రజలందరినీ ఒక తాడుమీద నడుపవలసిన భారం కార్మికవర్గంమీద పడింది. ఎందువల్లనంటే, ఫాసిజం ఒక్క కార్మికవర్గా నికి మాత్రమే కాకుండా, ప్రపంచప్రజలందరికీ భయం కరమైన మహామారి. దీన్ని సమూలంగా నాశనం చేయడం ప్రతి స్వాతంత్ర్యప్రియుని కర్తవ్యం.

ఆంధ్రదేశ మందలి వివిధ జిల్లాలలో "మేడే" యీక్రింది ప్రదేశాలలో జరుపబడింది.

విశాఖపట్నం జిల్లా

విశాఖపట్నంలో సాయంత్రం 5 గంటలకు, 30 మంది వాలంటీర్లతో పార్టీ ఆఫీసునుండి ఊరేగింపు. సాయంత్రం 6 గంటలకు బస్సు స్టాండువద్ద బహిరంగ సభ. జరిగాయి కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్య సభలో ఉపన్యసించారు. ఫాసిజాన్ని జయప్ర దంగా ఎదుర్కొనేటందుకు ప్రజా ప్రతినిధులతో గూడిన జాతీయప్రభుత్వం అవసరం కాబట్టి, కాంగ్రెస్ నాయకుల్ని వెంటనే విడుదలచేయవలసిందనీ; ఆహార పదార్థాల కరువువల్ల అరాజకం—అల్లకల్లోలం వ్యాపించి జపాన్ ఏజంట్లకు సహాయకరం అవుతుంది కాబట్టి, ఈసమస్యలు పరిష్కరించడానికి చౌకడిపోలను విరి విగా స్థాపించాలనీ కోరుతూ సభలో తీర్మానించబడింది.

తూర్పుగోదావరి

కాకినాడ ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు, సిటీకమ్యూ నిస్టుకమిటీవారు, "మేడే" జరుపుకొనే నిమిత్తం బహి రంగసభకు అనుమతి కోరుతూ జిల్లాకలెక్టరుకు వ్రాశారు. కాని, దేశరక్షణకు యిది భంగకరం కాబట్టి వీల్లేదని డిఫెన్సుచట్టం 56 వ నిబంధనక్రింద నిషే ధిస్తూ కలెక్టరు జవాబిచ్చారు. ఈ జవాబుతో కామ్రేడ్సు నిరుత్సాహపడలేదు. ఆ సాయంత్రం, రాత్రి, నాలుగు పేటలలో కార్మికుల్ని సమావేశపరచి "మేడే" యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తెలియ జేశారు.

రాజమండ్రిలో కూడా యిలాగే ఊరేగింపులూ— బహిరంగసభలూ నిషేధించబడ్డాయి. కార్మికుల మధ్య పనిచేస్తున్న నలుగురు కమ్యూనిస్టుల్ని అరెస్టుచేసి, కొంతసేపయాక వదిలిపెట్టారు. ఆ రాత్రి పార్టీ ఆఫీసుకు, స్థానిక యువజనసంఘ కార్యాలయానికి, పోలీసులు వెళ్ళి సోదాచేశారు. ఇన్ని నిర్బంధాలు పెట్టినా, కార్మికుల—యువకుల గ్రూపుసమావేశాలు జరిపి, "మేడే" సందేశాన్ని గురించి ప్రచారంచేశారు. పార్టీకి రు. 6 విరాళాలు వసూలుచేశారు.

సామర్లకోట, పెద్దాపురం, ఉండూరు, గ్రామాలలో కమ్యూనిస్టులు, యువకులు ఇంటింటికి వెళ్ళి, ప్రచా రం గావించారు.

ర్యాలిలో కామ్రేడ్ జి. వెంకట్రాజు అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. సభకు 200 మంది ప్రజలు హాజరయ్యారు.

పశ్చిమగోదావరి

వితమర్రు గ్రామంలో గ్రామకమ్యూనిస్టు కమిటీ, గ్రామ రైతుసంఘాల యాజమాన్యాన బహిరంగసభ జరిగింది సభకు సంబంగి పాపినాయుడుగారు అధ్య క్షత వహించారు. కామ్రేడ్ అశ్వినీకుమారదత్తు ఉప న్యసించారు.

చింతలపూడి గ్రామంలో జరిగిన బహిరంగసభకు కామ్రేడ్ వగదాల కృష్ణమూర్తి అధ్యక్షుడు. కామ్రేడ్ పిరవెంకయ్య ఉపన్యాసకుడు.

బెజవాడలో సిటీకమ్యూనిస్టు కమిటీ, ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, [illegible] 8 కార్మిక సంస్థలు, యువజనసంఘం, మహిళా సంఘం, కలిసి "మేడే" జరిపాయి. సాయంత్రం 350 మంది పురుషులు, 100 మంది స్త్రీలు, కలిసి ఊరేగింపు జరిపారు. గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభకు కామ్రేడ్ ఎం. బసవపున్నయ్య అధ్యక్షుడు. కామ్రేడ్స్ పోతరాజు, టి. వెంకటేశ్వర రావు, "మేడే" ప్రాధాన్యతను వివరిస్తూ ఉపన్య సించారు.

గుంటూరు జిల్లా

తెనాలిలో సాయంత్రం గం 6 లకు సుమారు 100 మంది కార్మికులతో ఊరేగింపు. గం 7 లకు 300 మంది కార్మికుల యెదుట కామ్రేడ్ చదలవాడ పిచ్చ య్యచే జెండా ప్రతిష్ఠాపన, జరిగాయి. బహిరంగసభకు కామ్రేడ్ ఎల్. బాలగంగాధరరావు అధ్యక్షుడు. ఉప న్యాసకులు కామ్రేడ్స్ తెలప్రోలు సుబ్బారావు, రాములు, అమ్మయ్య, సి కె. రావు, గారలు.

కొరిటెపాడులో కామ్రేడ్ కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది కామ్రేడ్ వావి లాల గోపాలకృష్ణయ్యగారు సభలో ఉపన్యసించారు.

కొమ్మూరులో జరిగిన బహిరంగ సభకు వేముల పిచ్చయ్యగారు అధ్యక్షులు, కామ్రేడ్ [illegible] ఉపన్యాసకుడు.

కొల్లిపర, దావులూరు, తూములూరు, గ్రామాల నుండి 100 మంది వ్యవసాయకూలీలు [illegible] వచ్చి, కొల్లిపరలో సమావేశమయారు. కాట్రు రామ స్వామిగారు ఎర్రజెండా ఎగురవేశారు. సాయంత్రం గం 7 లకు జరిగిన బహిరంగసభకు—400 మంది రైతులు - కూలీలు హాజరయారు. కామ్రేడ్ మల్లికా ర్జునశర్మ ఆహారసమస్యను దేశరక్షణకు గల సంబం ధాన్ని వివరిస్తూ ఉపన్యసించారు.

నరసాయపాలెంలో జరిగిన సభకు సుమారు 600 మంది పురుషులు, 100 మంది స్త్రీలు హాజరయారు. కామ్రేడ్ [illegible] అధ్యక్షుడు. కామ్రేడ్ శ్రీకృష్ణ "మేడే" ప్రాము ఖ్యతను గురించి, కమ్యూనిస్టుపార్టీ అవలంబిస్తూన్న పంథానుగురించి ఉపన్యసించారు.

నెల్లూరు జిల్లా

బిట్రగుంటలో ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ యాజమాన్యాన సాయంత్రం పెద్ద ఊరేగింపు, బహిరంగసభ, జరిగాయి. సభకు కామ్రేడ్ సుబ్రహ్మణ్యం అధ్యక్షుడు కామ్రేడ్స్ శివరామశర్మ, వెంకయ్య, ఎ. వి. కృష్ణయ్య, గారలు రైల్వేకార్మికుల యిబ్బందుల్ని గురించి ఉపన్యసించారు.

ఇందుపూరులో స్థానిక కమ్యూనిస్టులు 10 వీధి మీటింగులు జరిపి, "మేడే" సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.

అనంతపూర్ జిల్లా

ఉరవకొండలో, పార్టీ ఆఫీసువందు జరిగిన సమా వేశంలో కామ్రేడ్ లక్ష్మీనారాయణ "మేడే"ను గురించి ఉపన్యసించారు.

నైజాం

హైదరాబాద్‌లో సుమారు 2,000 మంది కార్మి కులు "మేడే" ఉత్సవాన్ని జయప్రదంగా జరిపారు. కామ్రేడ్ మఖ్దూం ఉపన్యాసంతో సభ ప్రారంభ మయింది. కార్మికనాయకుడైన శ్రీ రాఘవేంద్రరావు, గారు కార్మికులు ఆహారం కొరకు పడే అవస్థను వర్ణించి, కార్మికులు ఐక్యతతో పనిచేయాలని హెచ్చ రించారు. నిజాంరైల్వే కార్మికసంఘంయొక్క ప్రధాన కార్యదర్శి శ్రీరామచంద్రరావుగారు చౌకడిపోల అవస రాన్నిగూర్చి ఉపన్యసించారు.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada.

END OF ISSUE